Reg. No. 1115

విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 22-8-1944 No 115

316207

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ఫ్యాక్టరీ మధురరోడు తిరుచినాపల్లి
కార్యాలయము 123 సిద్దబజారు తిరుచినాపల్లి
చంద్రా క్వాలిటి వజ్రములు
ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి
అన్నిపూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును.
నమ్మకమైన సీల్ లాట్లు
నోట్ R శ్రీరాములు శెట్టి. M.S. కృష్ణమూర్తి శెట్టి. భ్రష్టియిట్టు. N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు.

భారతసౌష్టవానికి భంగం: సిక్కులకు శాశ్వతదాస్యం

సిక్కు ప్రతినిధుల మహాసభలో సి. ఆర్. ప్రణాళికనిరసన

అమృతసర్, ఆగస్టు 20: నేటిదినం ఇచ్చటజాతేదారు మోహన సింగుగారి అధ్యక్షతను జరిగిన సిక్కుప్రతినిధుల మహాసభలో సి. ఆర్. ప్రణాళికను నిరసిస్తు, దేయనాయకుల విడుదలకోరుచు తీర్మానాలు గావింపబడెను. సిక్కుల హక్కుల రక్షణకై ఇతరపక్షాలతో రాయబారాలు సాగింప మాస్టరు తారాసింగుగారికి అధికార మివ్వబడెను.

మాస్టరు తారాసింగు ఉద్బోధ

"సిఖ్కు అంతా ఒక్కమాటపై నిలవాలి. లేక పోతే మనమాట చెల్లనెత్తు లేదు." అని మాస్టర్ తారాసింగుగారు అ. భా. సిఖ్కుసమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు. సి. ఆర్. ప్రణాళికను ఖండిస్తూ ఈ విధంగా చెప్పారు: పాకిస్తాన్ హిందూస్తాన్ అని భారత దేశాన్ని రెండుగా విభజిస్తే 17 లక్షల సిఖ్కులుగల 16 జిల్లాలు పాకిస్తాన్ లోకి, 20 లక్షలు గల 12 జిల్లాలు హిందూస్తాన్ లోకి పోతాయి. ఈ విధంగా 37 లక్షలు శాశ్వతంగా హిందువులకు, ముస్లిములకూ దాస్యంచేసే దౌర్భాగ్యం పడుతుంది. మహాత్ముడు నా పేరిట వ్రాసిన వుత్తరం ఇప్పుడే చేరింది. అందులో ఆయన చెప్పిన సమాధానం నాకే మీ సంతృప్తికరంగా కనిపించలేదు. ఒక్కసైపున జిన్నాకు మాటయిచ్చి, ఆ ప్రణాళికను సవరించటానికి తావున్నదని చెప్పటం చాలా విపరీతంగా వుంది.

రాజాజీ ప్రతిపాదనల నిరాకరణ

సి ఆర్. ప్రణాళికను నిరాకరిస్తూ ప్రధాన తీర్మానాన్ని గ్యానిషెర్ సింగ్ గారు ప్రతిపాదిస్తూ సిఖ్కు అయినవాడు ప్రతివాడు దీనికి వ్యతిరేకుడేనని పరిహద్దు రాష్ట్రంలోని ఆరుజిల్లాలు, సింధురాష్ట్రంలోని 8 జిల్లాలు, పంజాబులోని 16 జిల్లాలు పాకిస్తాన్‌లో పోతాయనీ ఈ ప్రాంతాల్లో ముస్లింలు100కి 60 మొదలు 80 వరకు మాత్రమే వున్నారనీ చెప్పారు. ఈముస్లిం ప్రాంతాల్లో సిఖ్కులకు ఒక్కటే ప్రతిష్ఠలు వుండవు. సిఖ్కులకు పవిత్రక్షేత్రమైన అమృతసర్ గూడా పాకిస్తాన్‌లోకి పోయే ప్రమాదం వుంది. సిఖ్కులను అణగదొక్కటానికి యత్నించే ఎవరికైనాని విరుచుకుపడతామనీ, మరెవరికన్నా తక్కువ హోదావుండరాదనీ హెచ్చరించిరి.

ఈ సమయంలో ఒక కమ్యూనిస్టుసభ్యుడు మాట్లాడలేవబోగా కమ్యూనిస్టులు సిఖ్కులకూ సమానమట్లాడటానికి అర్హత లేదని తారాసింగ్ గారు అడ్డు చెప్పిరి. దానిపై కొంతసేపు గలభా జరిగినమీదట శాంతి నెలకొనినది.

సర్దార్ కపూర్ సింగుగారు (అసెంబ్లీ కాంగ్రెసు పక్షనాయకులు) కాంగ్రెసు అఖండతనే కోరుతూన్నా విధిలేక ఈప్రణాళిక చెయ్యవలసి వచ్చిందనీ,సిఖ్కులను సంప్రదించందే ఏమీ చెయ్యరాదని మహాత్ముడు చెబుతూండగా తొందరపడి ఏమీ నిర్ణయం చెయ్యరాదనీ చెప్పారు. వీరు వుపన్యసిస్తూ వుండగా అనేక ప్రశ్నల వర్షం కురవగా వారికి అడ్డురావలదని తారాసింగుగారు చెప్పారు.

విభజనకు ప్రాతికూల్యం

భారతవిభజనను ప్రతిఘటిస్తూనూ, జాతీయ ప్రభుత్వాన్ని కోరుతూనూ, మెజారిటీకులంవారు సిఖ్కులను అణచివెయ్యకుండా వుండేట్లు పంజాబు సరిహద్దుల మార్చవలసిందిగానూ సర్దార్ మంగళ సింగుగారు రహస్యంచిరి.

సి. ఆర్ ప్రణాళిక తమ దేశభక్తినేగాక కాంగ్రెసు భక్తినిగూడా వూపివేసిందన్నారు. ఏ అఖండ భారతావని పటమునుచూచి సిఖ్కులు స్వతంత్రసమరంలో పురికొల్పారో అది ఇప్పుడు కాలరాస్తుండగా చూడవలసినదుస్థితి కలిగింది. పాకిస్తాన్‌లో ముస్లింలు వూరుకోరు. కాన్‌స్టాంటినోపిల్‌నుంచి అంబాలావరకు ముస్లిం సామ్రాజ్యాన్ని సృష్టించదలచారు. మహాత్ముడు గొప్పనాయకుడే కావచ్చు, గొప్ప తప్పిదాలుగూడా చెయ్యవచ్చు. గురుగోవిందునిరక్తం సిఖ్కులలో ప్రవహిస్తూన్నంతవరకూ పాకిస్తాన్‌ను సిఖ్కులు చీల్చి చెండాడుతారని సర్దారు మంగళసింగుగారు చెప్పిరి.

మహాసభలో ఈ క్రిందితీర్మానాలు ఆమోదింపబడెను.

"గాంధి - రాజాజీ ప్రణాళికను ఈ అఖిలపక్ష సిఖ్కు సమావేశం వారు నిష్కర్షగా నిరసిస్తూ, దాన్ని నిరాకరిస్తున్నారు. దాన్ని అమలుపరచటంవల్ల సిఖ్కులోకం రెండుగాచీలిపోయి శాశ్వతదాస్యానికి గురి అవుతుంది, భారతదేశసౌష్ఠవానికి భంగం వాటిల్లుతుంది. అరాచకం చెలరేగుతుంది సిఖ్కులసమ్మతిలేని దేగావింపబడిన ఎట్టి పరిష్కారంగాని సిఖ్కులను బాధించదు."

"రాజాజీ ప్రణాళికను ఎదుర్కొటకు సిఖ్కులందరినీ కట్టుకురావటానికి ఒక ప్రణాళికను కార్యక్రమాన్ని తయారు చెయ్యటానికి, దానిని ఆచరణలో పెట్టడానికి ఒక ఉపసంఘాన్ని నియమించటానికీ సిఖ్కుల హక్కుల రక్షించటానికి ఇతర కులాలవారితో రాయబారాలు సాగించటానికీ ఈ సభవారు మాస్టరు తారాసింగ్ గారికి అధికార మివ్వచున్నారు"

"దేశాభ్యుదయానికి ప్రతిష్టంభన ఆరిష్ట కారణమనీ, అందుచే దేశనాయకులను వదలి, జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించవలెననీ, సిఖ్కులు గౌరవకరమగు పరిష్కారానికి సంసిద్ధులుగా వున్నారనీ ఈ సభవారు తెలుపుచున్నారు.

సంగ్రామానంతరం నాలుగు పెద్దరాజ్యాలకు ప్రపంచాధిపత్యం

మిత్రరాజ్యాల యుద్ధాదర్శాలకు విరుద్ధము

ఇతరజాతుల మంచిచెడ్డల నిర్ణయించు హక్కు మనకులేదు

గవర్నరు డ్యూయిహెచ్చరిక: కార్డెల్‌హల్ జవాబు

యుద్ధానంతరం గొప్ప రాజ్యములవారు ప్రపంచమును పంచుకొను ప్లానులను విమర్శించుచు అధ్యక్షపదవికి రిపబ్లికను అభ్యర్థిగా పోటీచేయుచున్న థామస్ డేవీగారు గావించిన ప్రకటనయొక్క పూర్తి పాఠము ఈ దిగువ నొసంగబడినది:

డుంబార్టన్ ఓక్స్‌లో జరుగనున్న సభ విషయమై యిటీవల వచ్చిన వార్తలవల్ల నాకు అపరిమిత మగు ఆందోళన కలిగినది. ప్రపంచమునందలి దేశములను, పెద్దవానిని, చిన్నవానిని సైతము యీసభను జరుపుచున్న 4 గొప్ప రాజ్యముల బలవంతమునకు గురిచేయు నుద్దేశించుచున్నారని ఈవార్తలు సూచించుచున్నవి. ఈ సందర్భమున నాకు తోచిన కొన్ని ప్రధానవిషయములను స్పష్టము చేయుగోరుచున్నాను. భవిష్యత్ శాంతికి సంబంధించిన సమస్య ద్విముఖమైనది. ఒకటి జర్మనీ జపానులకు సంబంధించి యున్నది. ఈ దేశములను సంపూర్ణముగా ఓడింపవలసియున్నది. ఓడించుటమాత్రమే గాదు, తిరిగి నిరంకుశాధికారము నెరపు శక్తి మరల యితర దేశములపై దండయాత్ర చేయుశక్తి ఈదేశముల కెన్నటికి లేకుండ చేయుట అవసరము. బ్రిటన్, రష్యా, చైనా, అమెరికాల సమష్టిబలము ఈ దేశముల ఓటమికి కారణభూతమగును. కనుక జర్మనీ జపానులు మరల ప్రపంచశాంతికి భంగము కలుగకుండ చేయుటకుగాను ఈ నలుగురు మిత్రులు యిప్పటివలెనే ముందుగూడ ఐకమత్యముతో మెలగవలసి యుండురు.

కష్టగూయిష్టమగు యుద్ధానంతర సమయము గడచిన తరువాత ప్రపంచమునందలి తక్కిన దేశములవారికి స్థిరముగా న్యాయము ప్రసాదించుపట్టున ఈ వైఖరికంటె అత్యంత భిన్నమగు వైఖరి నవలంబింపవలసియుండును. బలప్రయోగమువల్లను, తమకు ప్రాబల్య ముండవలసిన ప్రాంతముల విషయమై ప్రత్యేక ఒడంబడికల మూలకముగాను ఈనాల్గు గొప్ప మిత్రరాజ్యములవారు కొంతకాలమువరకు ప్రపంచాధిపత్యము నెరపవలెనని ఈ సూచనలలో కొన్ని ఉద్దేశించుచున్నట్లు కనబడుచున్నవి. అభివృద్ధి నిరోధకమగు యిట్టి ఉద్దేశ్యముతో సభవారు పనిచేయకుందురు గాక యని ఆశించుచున్నాను. ప్రార్థించుచున్నాను. ఇట్టి ఉద్దేశ్యముతో సభవారు పనిచేసినయెడల ప్రపంచశాంతికి మరల తప్పక భంగమువాటిల్లును. శత్రువులబలము కంటె మనబలము చాల ఎక్కువైనంతమాత్రముచేత ప్రపంచవ్యవస్థను తీర్చిదిద్దు హక్కు మనకు చేకూరదు. తక్కిన ప్రపంచమంతయు మన బలవంతమునకు లోనైయుండగా మనవాల్లు రాజ్యములవారు ఎల్లప్పుడు యిష్టమువచ్చినట్లు చేయవచ్చునని గూడ అర్థముకాదు. ఇది తీవ్రరూపము దాల్చిన సామ్రాజ్యతత్త్వమే యగును అమెరికాప్రజలు యిట్టిసూచనను నిరాకరింతురు. శాంతికాముల దేశములవారు సమానులుగాను సర్వస్వతంత్రులు గాను పరస్పర సహకారభావమున పనిచేసినప్పుడే శాంతి యేర్పడును.

శాంతికి బలప్రయోగం

స్థిరముగా శాంతి నెలకొల్పు కార్యక్రమమునందు బలప్రయోగము అత్యంత ముఖ్యమైనదే. కాని శాశ్వతంగా అంతర్జాతీయసమస్యలను పరిష్కరించుపట్టున, కేవలము బలప్రయోగముపై నాధారపడి, శాంతి భద్ర

2 వ పేజీ చూడుడు

సందర్భాసందర్భ పరిజ్ఞానం

విమర్శలకు రాజాజీ జవాబు

మద్రాసు, ఆగస్టు 20: సి. రాజగోపాలాచార్యులుగారు క్రింది విధంగా ఒక ప్రకటన చేశారు: "సందర్భాసందర్భాల పరిజ్ఞానంలో అఖండపాండిత్యం సంపాదించిన మద్రాసులోని కొంతమంది పెద్దలకు ఇప్పుడు పని బాగా తగిలినట్లున్నది. మాపులలోని ఏకత్వాన్నీ, జాతిఏకత్వాన్నీ కలగాపులగంచేసి కలవర పెట్టి సందరగోళం చేస్తున్నానని ఒకలేని పోని దోషాన్ని, 19 వ శతాబ్దపు ఆంగ్లో-శాక్సను భాషాపాండిత్య మంతా వినియోగించి, చేతనయినన్ని జిలుగులు మెరుగులు పెట్టుకూ పదేపదే ఉద్ఘాటిస్తున్నారు. సారాసారవివేచన చేయలేని హృదయులకు అది తృప్తి కలిగిస్తే కలిగించవచ్చు. కాని సారాసార వివేచనచేయగల బుద్ధిమంతులను అది యేమీ కలతపెట్టజాలదు. వెనుకటి ప్రకటనలతో సందర్భించుచ మొక్కటే సర్వస్థాపకపు గీటురాయి అయేటట్టయితే యికమరి రాజీకి గాని, ఒడంబడికకుగాని అవకాశం లేనే లేదన్నమాటే. చర్చా స్వాతంత్ర్యానికి గూడ ఉపయోగం లేదన్నమాటే. గాంధీగారి వెనుకటి ప్రకటనలూ, వైఖరీ, రాజకీయదృక్పథాలకున్నూ, నా ప్రతిపాదనల నిరాకరణకున్నూ పొత్తు కలియడం లేదనీ,సందర్భం పొసగడం లేదనీ నేను 1942 లో వెల్లడించినప్పుడు ఈసందర్భాసందర్భపరిజ్ఞానం గల పెద్దలెవరూ నోరు తెరవలేక పోయినారు. ఊరికేనే నన్ను ద్రోసిరాజు చేసినంత మాత్రానికే వారు తృప్తిపడిపోయినారు. నేను తప్పుచేసినట్టు బాహాటంగా ఋజువైపోయినట్టుగానే వారనుకొన్నారు. ఆ పెద్ద మనుష్యులే నేడు గాంధీజీని ఆయన వెనుకటి ప్రకటనలతో నే ఖండించే ప్రయత్నంలో పనికట్టుకొని కూర్చున్నారు. గాంధీగారి కర్మవేదాంతంలోనిసారాన్నీ, దాని మూలసూత్రాలనూ గ్రహించడానికి వారి సుదీర్ఘ సన్నిహిత సాహచర్యం కావలసివున్నది జీవితమంతా ఆయనతో పొందసందాఉండి ఆయనను ప్రతికూలించినవారు ఆయన గొప్పదనాన్నిగాని, ఆయన శక్తిసామర్థ్యాలనుగాని. ఆయనలోని సందర్భాసందర్భాలనుగాని, గ్రహింపలేరు. "ఎవరి జీవితం గాని ఒకే ఒక సరళరేఖకాదు. అది ఒక అనంతమైన విధుల కదంబం. అడుగడుగునా సంఘర్షణలు వారితీసే మహా క్లిష్టమయింది అది. ఏపని తాను చేయవచ్చో ఏపని తాను చేయరాదో నిర్ణయించుకునే భారం ఎవరికి వారే వహించవలెను." ఇవి నా సొంతమాటలు కావు. గాంధీగారివి. 1925 నాటి ఒకవ్యాసంలోవి. గాంధీగారి అసందర్భాలను ఋజువుచేయడం ద్వారా సమస్యాపరిష్కారం చేయజూచేవారు ఈ మాటలను బాగా మననంచేయవలెను."

గోరింగు నిర్బంధంలో ఉన్నాడా!

స్టాక్‌హోం, ఆగస్టు 20: హిట్లర్ను చంపాలని పన్నిన కుట్రలో పాల్గొనిన జనరల్సును ఉరిశిక్షనుండి తప్పించాలని ప్రయత్నం చేశాడనే అనుమానంతో గోరింగు, అతని భార్య కూడ నిర్బంధంలో నుంచబడ్డారని యిక్కడకు వచ్చిన నిర్ధారణకాని వార్తలు తెల్పుతున్నయి.

పాతధోరణిని గాంధి ఇక వదలవలెను

పాకిస్తాన్ చర్చలపై శాస్త్రిగారివ్యాఖ్య

చెన్నపట్నం, ఆగస్టు 21: 'ఇప్పుడిక పాకిస్తాన్ విషయమైన మహాత్ముని అంగీకారం ఆచరణయోగ్యం కాదు' అంటూ రైటానరబిల్ శ్రీనివాసశాస్త్రిగారు నేడొక ప్రకటనలో తెలియజేస్తున్నారు. రాజాజీ ప్రతిపాదనలకు ముఖ్యమైన మరకు చెల్లలేదు. గనక దేశంలో అనేక సంఘములవారు సంస్థానాధీశులతో సహా ఈ ప్రతిపాదనలకు వ్యతిరేకులుగనక ముందట అనుకున్న అంశములపై ఆధారపడి గాంధీ జిన్నా చర్చలు జరగరాదనీ ప్రభుత్వకర్తవ్యం మునుపటివలె ప్రభుత్వ విధానం సర్వత్ర వుండేబందుకు ప్రయత్నం చేయడమేననీ శాస్త్రిగారు సూచిస్తున్నారు.

అ. ప్రె.

టులాన్‌పై విజృంభణ

జర్మన్ సేనలకు ప్రమాద పరిస్థితి

లండన్, ఆగస్టు 20: ఫ్రెంచి దక్షిణ కోస్తాలో సాగుతున్న మిత్రపురోగమనం ఫలితంగా టులాన్‌కు ప్రమాదం హెచ్చుతున్నదని మెడిటరేనియన్ రంగంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరివ్రాస్తున్నాడు. నగర పరిసరాలలోనే మిత్రసేనలు ఇప్పుడు పోరాడుతున్నట్లు తెలుస్తున్నది. వివిధదేశలలో మిత్రపురోగమనం నిరంతరాయంగా సాగుతున్నది. బీచ్ హెడ్‌పై ఎడతెరిపి లేకుండా అగ్నివర్షం కురిపించబడుతున్నది ఎక్కడైనా శత్రు ప్రతిఘటన స్థానాలను ఎదుర్కొన్నట్లయితే మిత్రదళాలు వాటికి పక్కగా తొలగిపోతున్నవి. సెయింట్ మాక్సిమిన్‌కు నైరుతిదిశగా పురోగమిస్తున్న మిత్రదళం చాలామైళ్లు ముందుకు పోగలిగింది.

టులాన్‌చుట్టూ ఫిరంగికాల్పుల మోత ఎక్కువైందని సప్తమ సైన్యంతోవున్న రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు. యుద్ధరంగం క్రమేపీపశ్చిమదిశకు విస్తరిస్తున్నది. టులానునగర ప్రాంగణంలో సముద్రతీరం పొడవునా జర్మను ప్రతిఘటన ఎక్కువైనట్లు కనబడుతున్నది.

దక్షిణ ఫ్రాన్సులో మిత్రసేనలు డ్యూరెన్స్‌నదిని అనేక చోట్ల దాటినది.

జర్మనుల దుస్థితి

టులాను, మార్సెల్లీనగరాలనుంచి ఖాళీ చేయనైనా చేయాలి. లేదా మిత్రసేనల చుట్టడిలో చిక్కుబడిపోనైనా పోవాలి. బీచ్ హెడ్ తూర్పు భాగంలో కూడా జర్మనులు ఇదే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు.

పెర్పిగ్నాన్ అనే పట్టణంలోని జర్మన్ రక్షణదళం గొరిల్లా దళానికి లొంగిపోయింది. ఫ్రెంచి కవచ, కాల్బలదళంలా టులాన్‌పైకి శీఘ్రగతిని పురోగమిస్తున్నవి.

దక్షిణ ఫ్రాన్సులో బ్రిడ్జిహెడ్ ప్రాంతంనుంచి మిత్రసేనలు మరొక 20 మైళ్లు పురోగమనం సాగించగలిగినవని మెడిటరేనియన్ కార్యాలయ ప్రకటన. పశ్చిమ పార్శ్వంలో ఫ్రెంచి సేనలు హైఖుర్స్ అనే పట్టణానికి రెండుమైళ్లదూరంలోవున్నది.

దక్షిణ ఫ్రాన్సు రంగంలో ఇప్పటివరకు 12,000 మందికి పైగా జర్మనులు ఖైదీలుగా చిక్కారు.

గాంధిజీ ప్రతిపాదనలకు ఆమోదము

బ్రిటిష్ ప్రభుత్వవైఖరి ఖండన

బొంబయిశాసనసభ కాంగ్రెసు పార్టీసభ్యుల తీర్మానాలు

బొంబాయి, ఆగస్టు 20: రాజ్యాంగ ప్రతిష్టంభనను పరిష్కరించుటకు గాంధీ మహాత్ముడు చేసిన ప్రతిపాదనలను ఆమోదించి బలపరుస్తూనూ, ఇటీవలనే కామన్స్ సభలో ఇండియా కార్యదర్శి ప్రకటనలవల్లా, గాంధీగారికి రాజప్రతినిధి యిచ్చిన ప్రత్యుత్తరంవల్లా లేటెల్లంగా వ్యక్తమవుతున్న బ్రిటిషువారి వైఖరిని ఖండిస్తూనూ నేటి సమావేశంలో బొంబాయి లెజిస్లేటివ్ కాంగ్రెసు పార్టీవారు ఒక తీర్మానంచేశారు.

అందులోని వివరాలు సంగ్రహంగా ఇలాఉన్నవి. "భారతదేశానికి స్వాతంత్ర్యమిస్తూ తక్షణమే ఒక ప్రకటనచేయవలెననీ, ఇండియాలో బ్రిటిషు అధికారం తొలగిపోవాలనీ 1942 ఆగస్టులో అ. భా. కా. క. వారు ఒక తీర్మానంలో కోరినకోరికను ఈ సభవారు త్రికరణశుద్ధిగా బలపరుస్తున్నారు. (1) దేశంలో పొడసూపుతూన్న కటికకాటకాల బాధలను తొలగించి దేశప్రజల గాఢ విశ్వాసాన్ని మళ్లీ పొందవలెనంటేనూ, (2) 1935 ఇండియా ఆక్టులోని 93 వ సెక్షను ప్రకారం దాపరమయిన బాధ్యతా విరహిత ప్రభుత్వాలకు స్వస్తిచెప్పి దేశంలో చెలరేగియున్న అవిశ్వాసాన్నీ, అవినీతినీ, ద్వేషాన్నీ రూపుమాపుతూని పరిపాలనను సక్రమవిధంగ సాగించవలెనంటేనూ, (3) యుద్ధానంతరం జరుగనున్న శాంతిసభకు ప్రజాభిప్రాయాన్ని చూరగొని నిజమయిన ప్రజాప్రతినిధులని పంపుకొనుచున్న భారత ప్రతినిధులనే పంపి ఈదేశపు భవిష్యత్ పారిశ్రామిక, ఆర్థిక క్షేమలాభాలను కాపాడుకొనునట్లు చేసి భారతీయుల ధర్మమైన కోర్కెలకు న్యాయం ప్రసాదించవలెనంటేనూ, (4) భారతీయుల అనుమానాలనూ, భయాలనూ గట్టిగా తొలగించి, హృదయ పూర్వకమైన వారి సంపూర్ణ సహకారంతో జపానుతో యుద్ధాన్ని జయప్రదంగా కొనసాగించవలెనని ఉంటేనూ ప్రభుత్వాధికారాన్ని వెంటనే కేంద్ర శాసనసభలోని ఎన్నిక సభ్యుల విశ్వాసాన్ని దూరగొన్న జాతీయ ప్రభుత్వపరం చేయడం బ్రిటన్-ఇండియా ఉభయ రాజ్యాలకున్నూ క్షేమకరమని ఈ సభవారు గట్టిగా విశ్వసిస్తున్నారు కాబట్టి ఈ సభవారు గాంధీజీ ప్రతిపాదనలను హృదయ స్ఫూర్తిగా ఆమోదించి, బ్రిటిషువారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నారు. మరిన్నీ గాంధీగారి యీన్యాయసమ్మతమైన కోర్కెలనూ, ప్రభుత్వంవారి యీప్రతికూల వైఖరినీ తమతమ నియోజకవర్గాలలోని ప్రజలలో విశదీకరించి ప్రచారం చేయవలెనని యీసభవారు సభ్యుల నందరినీ కోరుతున్నారు."

సి. ఆర్. ప్రణాళిక

సాంఘిక పరిష్కారానికి రాజాజీ తయారుచేసిన ప్రణాళికను బలపరుస్తూ మరియొక తీర్మానం చేయబడెను. గాంధీగారి చతుర్దశ నిర్మాణ కార్యక్రమాన్ని శాయశక్తులా పాటుపడి అమలు పెట్టవలెనని సభ్యులందరినీ కోరుతూ ఇంకొక తీర్మానం చేయబడెను. కస్తూరీబాయి స్మారకనిధికి విరివిగా విరాళా లివ్వవలెననీ, తమతమ నియోజకవర్గాలలో ఈనిధి వసూళ్లకు తోడ్పడవలెననీ సభవారు సభ్యులకు విజ్ఞప్తిచేసిరి. ఈ సాయంత్రంతో ఈ సమావేశం పూర్తి అయ్యెను.

సంధ్యాసమయ పరిజ్ఞానం

విమర్శలకు రాజాజీ జవాబు

మద్రాసు, ఆగస్టు 20: సి. రాజగోపాలాచార్యులుగారు క్రింది విధంగా ఒక ప్రకటన చేశారు: "సందర్భాసందర్భాల పరిజ్ఞానంలో అఖండపాండిత్యం సంపాదించిన మద్రాసులోని కొంతమంది పెద్దలకు ఇప్పుడు పని బాగా తగిలినట్లున్నది. మాపులలోని ఏకత్వాన్నీ, జాతిఏకత్వాన్నీ కలగాపులగంచేసి కలవర పెట్టి సందరగోళం చేస్తున్నానని ఒకలేని పోని దోషాన్ని, 19 వ శతాబ్దపు ఆంగ్లో-శాక్సను భాషాపాండిత్య మంతా వినియోగించి, చేతనయినన్ని జిలుగులు మెరుగులు పెట్టుకూ పదేపదే ఉద్ఘాటిస్తున్నారు. సారాసారవివేచన చేయలేని హృదయులకు అది తృప్తి కలిగిస్తే కలిగించవచ్చు. కాని సారాసార వివేచనచేయగల బుద్ధిమంతులను అది యేమీ కలతపెట్టజాలదు. వెనుకటి ప్రకటనలతో సందర్భించుచ మొక్కటే సర్వస్థాపకపు గీటురాయి అయేటట్టయితే యికమరి రాజీకి గాని, ఒడంబడికకుగాని అవకాశం లేనే లేదన్నమాటే. చర్చా స్వాతంత్ర్యానికి గూడ ఉపయోగం లేదన్నమాటే. గాంధీగారి వెనుకటి ప్రకటనలూ, వైఖరీ, రాజకీయదృక్పథాలకున్నూ, నా ప్రతిపాదనల నిరాకరణకున్నూ పొత్తు కలియడం లేదనీ,సందర్భం పొసగడం లేదనీ నేను 1942 లో వెల్లడించినప్పుడు ఈసందర్భాసందర్భపరిజ్ఞానం గల పెద్దలెవరూ నోరు తెరవలేక పోయినారు. ఊరికేనే నన్ను ద్రోసిరాజు చేసినంత మాత్రానికే వారు తృప్తిపడిపోయినారు. నేను తప్పుచేసినట్టు బాహాటంగా ఋజువైపోయినట్టుగానే వారనుకొన్నారు. ఆ పెద్ద మనుష్యులే నేడు గాంధీజీని ఆయన వెనుకటి ప్రకటనలతో నే ఖండించే ప్రయత్నంలో పనికట్టుకొని కూర్చున్నారు. గాంధీగారి కర్మవేదాంతంలోనిసారాన్నీ, దాని మూలసూత్రాలనూ గ్రహించడానికి వారి సుదీర్ఘ సన్నిహిత సాహచర్యం కావలసివున్నది జీవితమంతా ఆయనతో పొందసందాఉండి ఆయనను ప్రతికూలించినవారు ఆయన గొప్పదనాన్నిగాని, ఆయన శక్తిసామర్థ్యాలనుగాని. ఆయనలోని సందర్భాసందర్భాలనుగాని, గ్రహింపలేరు. "ఎవరి జీవితం గాని ఒకే ఒక సరళరేఖకాదు. అది ఒక అనంతమైన విధుల కదంబం. అడుగడుగునా సంఘర్షణలు వారితీసే మహా క్లిష్టమయింది అది. ఏపని తాను చేయవచ్చో ఏపని తాను చేయరాదో నిర్ణయించుకునే భారం ఎవరికి వారే వహించవలెను." ఇవి నా సొంతమాటలు కావు. గాంధీగారివి. 1925 నాటి ఒకవ్యాసంలోవి. గాంధీగారి అసందర్భాలను ఋజువుచేయడం ద్వారా సమస్యాపరిష్కారం చేయజూచేవారు ఈ మాటలను బాగా మననంచేయవలెను."

పారిస్‌పై మిత్రసేనల ముఖాముఖి ముట్టడి

నగరప్రాంగణంలో మిత్ర టాంకుదళాలచేరిక.

జర్మన్ అధికారులపై ఫ్రెంచిప్రజల తిరుగుబాటు

లండన్, ఆగస్టు 20: పారిస్‌నగరంపై ముఖాముఖి ముట్టడి సాగిస్తున్న అమెరికన్ సేనలు వర్సెలీపట్టణ పరిసరాలలోకి చేరినవని అమెరికన్ సేనలతోవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. వర్సెలీపట్టణం పారిస్‌నగర సరిహద్దుకు ఆరుమైళ్లదూరంలో వుంటుంది.

జనరల్ పాటన్ టాంకుదళాల కుడిపార్శ్వం విశాలరంగంలో పారిస్‌నగరానికి పక్కవాటుగా పురోగమిస్తున్నది.

ఛానెల్‌రేవులతో పారిస్‌నగరాన్ని కలిపే రోడ్ల కూడలిస్థానాలకు, దక్షిణఫ్రాన్సు, స్విట్జర్లాండు, జర్మనీసరిహద్దులలోనికీలకస్థానాలకు అమెరికన్‌టాంకుల విజృంభణకారణంగా ప్రమాదం ఏర్పడుతున్నది.

గత ప్రపంచ యుద్ధానంతరం శాంతి సమావేశం జరిగింది వర్సెల్లీ పట్టణంలోనే. పారిస్‌నగర సరిహద్దుకూ ఈ పట్టణానికి దూరం దాదాపు 10 మైళ్లు వుంటుంది.

పారిస్‌లో తిరుగుబాటు

ఫ్రెంచి రాజధానిలోని ఫ్రెంచిప్రజలందరూ ఆయుధధారులై తిరుగుబాటు సాగిస్తున్నారని పారిస్ రేడియో ప్రకటన తెలుపుతున్నది.

అమెరికన్ గస్తీదళాలు పారిస్‌కు ఆగ్నేయంగా 21 మైళ్ల దూరంలో మీలన్ ప్రాంతంలో పోరాడుతున్నవని తెలుస్తున్నది. వర్సెలీ, ఫ్రాంటెన్‌బ్లూ, ప్రాంతాలలోకూడా గస్తీదళాలు శత్రుసేనలతోతలపడుతున్నవి. ఆర్లీన్స్‌కు తూర్పుగా 20 మైళ్లలో మాంటార్గిస్ దిశగాకూడా మరొక మిత్రదళం పోరాడుతున్నది మీలన్ సీన్ నది ఎగువభాగంలో వున్నది.

సీన్ తూర్పున యుద్ధం

విమానాలద్వారాను, పారాషూట్ల ద్వారాను మిత్రసేనలు సీన్ నదికి తూర్పుగా దిగినవని జర్మన్ న్యూస్ ఏజెన్సీ తెలుపుతున్నది. ఈ విమానవాహక సేనల సహాయంతో మిత్రటాంకులు సీన్‌నదిని దాటినవి. నదికి తూర్పుగా ప్రస్తుతం ఘోర యుద్ధం సాగుతున్నది.

లోయర్ నది ఎగువభాగంపైగా పురోగమిస్తున్న అమెరికన్ సేనలు మోంటార్గిస్ పరిసరాలలోకి తోసుకపోయినవనీ, మోంటార్గిస్ ఫాంటెన్‌బ్లూ అనేవి రెండూ రెండు ప్రధాన రహస్తాల కూడలి స్థానాలనీ రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. జనరల్ పాటన్ సేనలు పారిస్‌కు సమీపించగానే అమెరికన్ సేనల వామపార్శ్వం సీన్

2 వ పేజీ చూడుడు

భారత భవిష్యత్తుపై ప్రపంచశాంతి ఆధారపడి యుండును

ఇది మనసదుద్దేశాలకు విషమపరీక్ష:

ఒక అమెరికా మిషనరి హెచ్చరిక

స్టాంటన్ (వర్జీనియా), ఆగస్టు 19: ఇండియాలో కొన్నాళ్లు మిషనరీగా ఉండివచ్చిన డా॥ ఇ. స్టాన్లీ జోన్సుగారు ఇక్కడ ఒకసభలో ప్రసంగిస్తూ ఇట్లనిరి: "ఉత్తరోత్తర సంవత్సరాల్లో మళ్లీ ఈ పాడుయుద్ధాలు ఇట్లాగే దాపరిస్తాయో, లేక భగవంతుని ధర్మాన దాపరించందానే పోతాయో ఆవిషయం తొంభైతొమ్మిదిపాళ్లు భారతదేశపు భవిష్యత్తే నిర్ణయింప బోతున్నది. మనసదుద్దేశ్యాలయొక్క విషమపరీక్షను భారతదేశము ఒక గీటురాయిగా పరిణమించి కూర్చున్నది. అక్కడ స్వాతంత్ర్య ప్రదానం జరుగుతుందా సరే. లేదా, సామ్రాజ్యవాదానికి ఏదో ఆపద మూడిందన్నమాటే. బ్రిటిషు కామన్వెల్తులోని శ్వేతజాతు లన్నింటికీ స్వాతంత్ర్య ప్రదానం చేయబడింది.

ఇండియాలో అట్లాగే శ్వేత ప్రజలకు మాత్రమే స్వాతంత్ర్య ప్రదానం చేయనున్నారో, లేక ప్రజాసామాన్య స్థరంగా ప్రజలందరికీ చేయనున్నారో ఇదమిత్థంగా జవాబు రావలసియున్నది. మానవజాతిలో మూడింట రెండుపాళ్ల జనాభా మన జవాబుకోసం ఆశ్రద్ధతో చూస్తున్నది. ఆజవాబేమో వెనుకపడిపోయి, బయటికి రావడంలేదు. ఈపరిస్థితి మనము తక్కబరచుకోకపోతే ఒకవంతు మైనారిటీకి, రెండువంతుల మెజారిటీకి సంఘర్షణ రప్పదు. అందుకు మనము తయారుగా ఉండవలని వస్తుంది."

"బైసురేటెడ్" మెగ్నీషియా
BISMAG
REGD TRADE MARK
(సంగ్రహంగా "బిస్మాగ్")
ఇప్పటి 'బిస్మాగ్' కార్టన్‌కు బదులు యుద్ధసమయపు ప్యాకింగులో అమ్మబడును. ప్రతి సీసామీద 'బిస్మాగ్' సీలు చూచుకొనుడు.
ఖరీదు: చిన్నపైజుకు రు. 1-2-0, పెద్దపైజుకు రు. 2-4-0 కంటె హెచ్చు యివ్వరాదు.

భోజనవేళకు
అజీర్ణము, పిత్తము, వాయువు, తదితర కడుపులోని బాధలకు స్వస్తి చెప్పండి. "బైసురేటె

కావలెను

మా ఎం ఓ. పి. మరియు హార్డ్ నుండీలకు యేజంట్లు, కాంట్రాక్టుల కావలెను. వివరములకు:—

J. SMITH & CO.,
Barai Khali (Dacca) Bengal.

ప్రకటన

శ్రీ సింహాచలం దేవస్థానం యిలాకా పుట్టుకొప్పల బంగళాలో స్న 135 ఫసలీలో జమవచ్చిన 5866 ఫౌనల జుట్టే 30-8-44 దిని శ్రీ సింహాచలం కోవెల ఆఫీసులో మధ్యాహ్నము నాలుగుగంటకు బహిరంగముగా యేలాం చేయబడును బెంగాలు-నాగపూరు రైల్వేలైనులోయున్న సింహాచలం స్టేషనుకు పూరు మూడుమైళ్లదూరము. వివరములు తెలుసుకొనగోరువారి శ్రీ సింహాచలం దేవస్థానం అమీనుగారికి వ్రాసిన తెలుసుకొనగలరు.

విజయనగరం, 10-8-44. } (Sd.) K. N. Anantha Raman I.C.S., Estate Collector

బెంగాల్ నాగపూర్ రైల్వే

పూజాశలవల ప్రయాణము

దుర్గాపూజా శలవలకు కన్సెషన్ టిక్కెట్లు యివ్వబడవు.

బ్రేయిన్ సర్వీసులు, వాటిలో స్థలము చాల మితము. శలవల ప్రయాణములకు అవి హెచ్చింపబడవు.

యుద్ధపనులకు అత్యవసరమైన రవాణాలకు రైల్వే సర్వీసులు కావలసియున్నవి.

శలవరోజులలో రైలు ప్రయాణపు ఉద్దేశము వదలుకొనండి.

కమర్షియల్ ట్రాఫిక్, మేనేజరు.

పోల్కహార్కు డైమండ్ వర్క్స్

చెన్నిన్ వజ్రములు

ఉన్నతమైన తయారింపు.

ఆన్ వెంటర్స్:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ. సవసరము లేదు. మీ పడక నుండి బలవంతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల. మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్తత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు రద్దిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు నుంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పని చేయును. యెరుపు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేటీ గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

పాలసుగంధితైలం

శిరోవేదనము, దేహనొప్పులు, జ్వరము, నిద్రలేమి దోషము, కీళ్లనొప్పులు మొదలగువానికి బంగీయుచుచో వత్రాయుచుం. 20 యం. నష్టపు. 1-12-0 వి. ఆ. 9

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా
ముఖ్యస్థానములు:—7, శీతమొదలియిని, కార్లికాన్, పెత్తు బాటిక్ ఎదురుగ.

ప్రకటన

22 వ తేదీ మంగళవారం వినాయకచతుర్థి యగుటచే మా కార్యాలయమునకు సెలవు. అందుచే 23-వ తేది గల ఆంధ్రపత్రిక వెలువడదు.

మేనేజరు.

గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద శు॥ చవితి 1944 సం॥ ఆగస్టు 22 మంగళవారం

మం॥ చవితి పూర్తి హ॥ తె 6-46 వర్జ్యం ప 1-32 మొ 3-18 కు.

శు॥ చవితి ఆగస్టు 23 బుధవారం

బు॥ చ ప 8 45 చిత్త పూర్తి వర్జ్యం ప 2 33 మొ 4-18 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ భాద్రపద శు॥ చవితి మంగళవారము

మృగతృష్ణ

అట్లాంటికు ఛార్టరు, సిద్ధాంత రీత్యా యావత్ప్రపంచ ప్రజలకు సరిసమాన హక్కులను ప్రతిష్ఠిస్తూవున్నప్పటికీ, ఆ చరణలో మాత్రం బ్రిటను, అమెరికాలు సంగ్రామానంతరం అశేష ప్రపంచాన్ని తమ ఆధిపత్యంకింద పెట్టుకోజూస్తున్నవని అనుమానించే దూరదృష్టి గల రాజ్యాంగ విదులనేకులు లేకపోలేదు. అమెరికా అధ్యక్షపదవికి రిపబ్లికను పక్షపు అభ్యర్థియైన థామస్ డ్యూయీగారు సంగ్రామానంతర శాంతి స్థాపన విషయమై, బ్రిటను, అమెరికా, రష్యా, చైనా ప్రభుత్వాల సమాలోచనలను గురించి కాపించిన ప్రకటన ఈ అనుమానాలను మరింత ధృవపరుస్తున్నది. సంగ్రామానంతర ప్రపంచవ్యవస్థగురించి పై నాలుగుప్రభుత్వా వారున్నూ నేడు రేపటిలో కలిసి చర్చించబోతున్నారు. ప్రపంచంలోవుండే చిన్నా పెద్ద జాతులన్నిటిని బ్రిటను అమెరికా, రష్యా, చైనాలు నాలుగున్నూ చేరి, శాశ్వతంగా తమ అధికారం కింపవుంచుకునేందుకై ఈ సమావేశంలో వ్యూహరచన జరగబోతున్నట్టు డ్యూయీగారనుమానిస్తున్నారు. జర్మనీ, జపాను దేశాలను పోడించటమే గాక, యుద్ధానంతరం ఇక ఎన్నటికీ ఈ దేశాలవల్ల ప్రపంచశాంతికి ముప్పురాకుండా మిత్రరాజ్య చతుష్టయం పరస్పర సహకారంతో పని చేయవలసిన అవసరాన్ని డ్యూయీగారంగీకరిస్తూనేవున్నారు. కాని పైనాలుగు రాజ్యాలవారున్నూ యావత్ప్రపంచాన్ని తమలో తాము పంపిణీ చేసుకొని, బలవంతంగా ఆయా రాజ్యాలపై అధికారం చలాయించటానికి సంకల్పిస్తున్నారనీ, అందువల్ల పగటిపెంట రాత్రివలె, శాంతి నాశనమై సంక్షోభంజనించి తీరుతుందనీ డ్యూయీగారు భావిస్తున్నారు. శత్రువులకంటె ఎక్కువ బలమీ నాలుగు రాజ్యాలవారున్నూ సమకూర్చుకొనజాలినంత మాత్రాన ప్రపంచ వ్యవస్థను తమ యిష్టానుసారం నిర్ణయించరాదనీ, అంతకంటె దుష్టమగు సామ్రాజ్యతత్వం మరొకటి వుండబోదనీ రిపబ్లికను పక్షనాయకులు స్పష్టంచేశారు.

డ్యూయీగారు వెల్లడించిన అనుమానాలు కేవలం నిరాధారమనీ, అమెరికా ప్రభుత్వంగాని, తమకు తెలిసినంతవరకు ఇతర ప్రభుత్వాలవారుగాని ఈ విధమైన ఆలోచన లేమిన్నీ తలపెట్టనేలేదని అమెరికా ప్రభుత్వ కార్యదర్శి కార్డల్ హల్‌గారు స్పష్టంగా ప్రకటించారు. ఐనప్పటికిన్నీ, డ్యూయీగారు చేసిన హెచ్చరిక చాలా సమయోచితమైనదని చెప్పకతప్పదు. డ్యూయీగారు నాలుగు మిత్రరాజ్యాలను పేర్కొన్నప్పటికీ బ్రిటను, అమెరికాలే ఈ సమావేశంలో ప్రధాన పాత్ర వహించుతవనటానికి సందేహంలేదు. ఐరోపారాజ్య వ్యవస్థలో రష్యా కొకవేళ పరిమితమైన అధికార మివ్వబడినా, వివిధఖండాల్లో ప్రస్తుతం తమకు గల అధికార ప్రాబల్యంవల్లనేమి, ఆర్థిక బలసంపత్తివల్లనేమి మొత్తంమీద బ్రిటను, అమెరికాలే యావత్ప్రపంచాధిపత్యాన్ని ఆశించటం సహజం.

ఈ విషయంలో ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికాఖండ వాసుల అనుమానాలను రహితంచేయడం మిత్రరాజ్య ప్రధాన భాగస్వాముల ప్రధాన కర్తవ్యం. "ప్రపంచంలో ఏమూల నివసించినప్పటికీ, ప్రతి వ్యక్తియొక్క ఔన్నత్యంలోను, సమానత్వంలోను విశ్వాసం కలిగినవారము మనము. స్వాతంత్ర్యానికి మన కెంతటి హక్కుగలదో ఇతరు లందరకూ అంతటి హక్కుగలదు. ఇతరుల మంచి చెడ్డలను నిర్ణయించుటకు గాని, విధించుటకు గాని, మనకేగాడు మరెవ్వరికిన్నీ స్వతస్సిద్ధమగు హక్కులేదు. ఈ సిద్ధాంతములను స్థాపించేటందుకే మనమీ యుద్ధంలో పోరాడుతున్నాము" అని అమెరికనుల వైఖరిని డ్యూయీగారు విశదీకరిస్తున్నారు. ఇదివరకు అమెరికా రాజ్యాంగవేత్త వెండెల్ విల్కీగారున్నూ, ఇండియాలో యూజ్వెల్టు ప్రతినిధిగా పనిజేసిన విలియం ఫిలిప్సుగారుకూడా తుల్యమైన అభిప్రాయాలనే ప్రకటించివున్నారు. కాని, ప్రస్తుతం అధికారంలోవుండే బ్రిటిషు, అమెరికను అధికారవర్గంయొక్క చిత్తవృత్తి నిష్కలంకంగా కన్పించటంలేదు. 'గ్రేటుబ్రిటన్ అండ్ ది యీస్టు' అను పత్రికలో సర్. ఆల్‌ఫ్రెడ్ వాట్సన్‌గారు బర్మాయొక్క భవిష్యద్రాజ్యాంగవ్యవస్థను చర్చిస్తూ, బర్మావంటి చిన్నచిన్న జాతులకు అధినివేశ ప్రతిపత్తిని యివ్వ చూడటం క్షేమకరం కాదనీ, దీర్ఘకాలం బర్మాబ్రిటను యొక్క ఆలన, పాలనలోవుండక తప్పదనీ వ్రాశారు. పరాధీన జాతులకన్నటికీ బ్రిటను ధర్మకర్తృత్వం వహించవలెనన్న ఈ సిద్ధాంతమే వెనుకటి సంగ్రామానికి గానీ, నేటి ప్రపంచయుద్ధానికి గాని హేతు భూతమైంది. బ్రిటిషువారి ఈ దృక్పథంలో మార్పు రానంతవరకు ప్రపంచశాంతి మృగతృష్ణ వంటిదే.

రూజ్వెల్టు, చర్చిలు సమావేశం వదంతులు నిరాధారమైనవి

వాషింగ్‌టన్. ఆగస్టు 20: అధ్యక్షుడు రూజ్వెల్టు, మిస్టర్ చర్చిలు బహుశః నవంబరులో జరుగనున్న అధ్యక్షుని యెన్నికలకు ముందుగానే లండను లేక పారిస్‌లో సమావేశమగుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అమెరికా పత్రికలు ప్రకటించినవార్తలు అబద్ధమని స్టీఫన్ ఎర్లీగారు అధ్యక్షుడు రూజ్వెల్టుగారి ప్రైవేటు సెక్రటరీ ప్రకటించిరి

నెహ్రూకాకి మనువడు

బొంబాయి, ఆగస్టు 20: శ్రీమతి ఇందిరా గాంధిగారు (పండిత జవహర్ లాలు నెహ్రూగారి కుమార్తె) నేడుదయం సర్సింగు హోములో మగబిడ్డను ప్రసవించెను.

అ. ప్రె.

ఆంగ్లో ఇండియను నాయకునకు అవమానం

రైలులో ఒక సైనికుని దుండగం

జబల్పూరు, ఆగస్టు 17: బారిస్టరు ఎం. ఎల్. ఎ. (సెంట్రల్) ఆంగ్లో ఇండియన్ అండ్ డామిసైల్డు యూరోపియన్సు ఆసోసియేషను అధ్యక్షుడు, వైస్రాయిగారి నేషనల్ డిఫెన్సు కౌన్సిలు సభ్యుడు అయిన ఎఫ్ ఆర్. ఆంథోనీగారు జబల్పూరునుంచి బొంబాయిమీదుగా భూపాలానికు ప్రయాణము చేయుటకు అటహాబాదునుంచి మెయిలులో ఒకటవ తరగతి పెట్టెలో ఒకబర్తు రిజర్వుచేయించుకొనిరి. జబల్పూరు స్టేషనుకు ఆబండి చేరుసరికి ఆ పెట్టెలో ఒక్క ప్రయాణికుడు మాత్రమే వుండెను. ఇతడు మిలిటరి దుస్తులు ధరించియుండెను. మూడుబర్తులు ఖాళీగా నే వుండెను. ఆంథోనీగారి నేనకుడు, తన యజమానుని సామాన్లను ఆ పెట్టెలో పెట్టి క్రిందకు దిగేసరికి, అందులో వున్న ప్రయాణికుడు ఆ సామాన్లను విసిరివైటపారేసెను. యింతలో ఆంథోనీగారు అక్కడికి వచ్చి చూచేసరికి తన సామాన్లు క్రిందపడి వుండెను. తన సేవకుణ్ణి ఆ పెట్టెలోని ప్రయాణికుడు నోటికొచ్చినట్లు తిట్టుచుండెను. ఆంథోనీగారు నయానా భయానా కూడా ఆ ప్రయాణికుణ్ణి ఒప్పించి పెట్టెలో ఎక్కటానికి ప్రయత్నించిరి. కాని లాభం లేకపోయెను. ఆఖరికి బలవంతంగా పెట్టెలో ఎక్కటానికి ప్రయత్నించేసరికి ఆ ప్రయాణికుడు తన పెట్టెలోనుంచి ఒక రివాల్వరుతీసి చేతపుచ్చుకొని దోవకడ్డంగానుంచుని "పెట్టెలో అడుగు పెట్టితే కాలుస్తాను" అంథోనీగార్ని బెదరించెను.

ఈ గోలంతావిని రైల్వేఉద్యోగులందరూ అక్కడపోగైరి. ఒక బ్రిటిషు మిలిటరీ పోలీసుకూడా ఆ ప్రయాణికుడికి చెప్పిచూచాడు. కాని అయన మొండిపట్టు మాత్రం వదలలేదు. ఆఖరికి ఆంథోనీగారు యీ విషయాన్ని రైల్వే మిలిటరీ పోలీసుకు ఫిర్యాదుచేయగా కాప్టెన్, కపూరు, ఆర్. టి. వి. గారు వచ్చి యుద్ధశబ్ద స్టేటుమెంట్లు తీసుకుని ఆంథోనీగారిని యింకొక మొదటితరగతి పెట్టెలో యెక్కించిరి. ఈ గందరగోళంతో రైలు 25 నిమిషాలు ఆలస్యమయ్యెను.

కేంద్రశాసనసభలో దీనిని ప్రస్తావించి, పౌరులు ప్రయాణాలకై ఉద్దేశింపబడిన రైలుపెట్టెలలో మిలిటరివాళ్లు చేస్తూవున్న దుండగాలను నివారించు మిలిటరీ పైఅధికారులకు తెలియజేయుదునని ఆంథోనీగారు చెప్పిరి.

యిట్లాగే గత మంగళవారంనాడు కట్నీ స్టేషనులో కూడా జరిగిందని తెలిసింది. ఒకటవ తరగతి టిక్కెట్టుకొన్న ఒక స్త్రీని పెట్టెలోకి ఎక్కనివ్వలేదట. అందు మూలాన ఆ రైలు 20 నిమిషాలు ఆలస్యమైనదట.

బర్మా రోడ్, హెంగ్యాంగ్ లలో చైనా సేనల విజయం

చుంకింగ్, ఆగస్టు 20: బర్మారోడ్డులో లుంగ్‌లింగ్ అగ్నేయాన 14 వ అమెరికను సైన్య విమానాల సాయంతో చైనా దళములు ఒక కొండను పట్టుకున్నవి.

హెంగ్యాంగ్‌లో నగరం వెలుపల ఒక ఎత్తయిన ప్రదేశం చైనాసేనల వశమయిందనీ, దక్షిణాన్నుంచి జపానుదళాలు తీసిన ఎదురు దెబ్బ భగ్నమైనదనీ చైనా అధికార ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

ఫ్రాన్సుకు జనరల్ డీగోల్ ఆగమనం

లండన్, ఆగస్టు 20: జనరల్ డీగోల్ ఫ్రాన్సుకు వచ్చినట్లు థెర్బోర్గు రేడియో ప్రకటించింది ఫ్రెంచి దళాధిపతి జనరల్ కోనిగ్ కూడా డీగోల్-వెంటవున్నట్లు తెలుస్తున్నది. త్వరలో పారిస్ కు దాస్యవిముక్తి చేకూరబోతున్నది కాబట్టి జనరల్ డీగోల్, జనరల్ కోనిగ్ చిన్న సమావేశం జరపడానికి జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయానికి వెళ్లారు.

ఇటలీలో పురోగమనం

లండను, ఆగస్టు 20: ఇటలీ రంగంలో మిత్రబలములు పురోగమిస్తున్నవి. పంచమ సైన్యంతో నేడు బ్రెయోల్ దళంపన్చి ఒకటి కలిసినది. రుమేనియా, బైలీషియా, స్లోవాకియాలోని నూనె గుడ్డిబావులు కర్మాగారాలపై దాడులు జరిగినవి. టులూన్ నాకాశ్రయంలోని ఫిరంగిస్థావరాలపై 15 సార్లు మిత్రరాజ్య మధ్యరకం బాంబర్లు దాడి జరిపినవి.

జపానుపై దాడి

లండను, ఆగస్టు 20: జపాన్ గడ్డపై న్యూగినీలోని పాపువాకస్థావరాలపై అమెరికన్ విమానాలు ఆదివారం నాడు దాడి జరిపినవని టోకియో రేడియో ప్రకటించింది.

బర్మాలో మిత్రరాజ్యదళాలు

చిండ్విన్ నదీతీరాలలో సంఘర్షణలు

టాము, ఆగస్టు 20: తిడ్డిం రోడ్ లో 75 వ మైలు రాయినిదాటి మిత్రరాజ్య అగ్రదళములు వెళ్లినవి. ఈ మైలు రాయి దాటితే బర్మా. అనగా ఇండియాగడ్డపై జపాన్ దళం నిశ్శేషం అయినట్లె బర్మాలో ఒకమైలు లోపలికి మిత్రరాజ్య దళములు చొచ్చుకుపోయినవి. టాముకు 19 మైళ్లలో గల స్థావరంలోనుంచి జపాన్ దళములు తరిమివేయబడినవి. చిండ్విన్ వెళ్లే ఒకమార్గాన కొన్ని సంఘర్షణలు జరుగుచున్నవి.

ఉత్తరబర్మాలో సిన్బాయైపుకు 36 వ డివిజన్ నెట్టుకపోతున్నది.

వర్కింగు కమిటీ సభ్యులు

మదరాసు, ఆగస్టు 21: కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు నిర్బంధంలో నున్నవారిని, అహమదు నగరునుండి స్వరాష్ట్రములకు పంపివేయుదురని ఉత్తర హిందూస్థానం పత్రికలో ప్రకటించబడెను. అట్టి భోగట్టా తమకేమీ తెలియదని యిచట అధికారవర్గములందు విచారింపగ తెలిసెను. అట్లే లక్నోలో అధికారులు గూడ తెలిపినట్లు వార్త నడ్చెను.

ప్యారిసుపై ముట్టడి

1 వ పేజీ తరువాయి

నదిని దాటిందని బెర్లిన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది దీన్నిబట్టి, పారిస్ పైకి అమెరికన్ సేనలు రెండవకత్తెరవ్యూహాన్ని పన్నుతున్నవని బోధపడుతున్నది.

ఛార్టర్స్ నుంచి ఈశాన్యదిశగానూ, ట్రూనుంచి తూర్పుదిశగానూ విజృంభిస్తున్న అమెరికన్ టాంకుదళాలు హవాడాన్ రాంబొయిలెట్, ఆర్పజాన్-ఇటాంపీస్-పిథివీర్స్‌శ్రేణి పొడునునా పోరాడుతున్నవని జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది. హవాడాన్ ట్రూకు 11 మైళ్లు తూర్పుగా, రాంబొయిలెట్ పారిస్‌కు 24 మైళ్ళు వైపుతిదిశగా వున్నవి.

సీన్‌నదిని ఇంకా అనేకచోట్ల దాటడానికి అదనపు మిత్రసేనలు వచ్చిపడినవని జర్మన్ హైకమాండ్ రేడియోద్వారా ప్రకటిస్తున్నది. రాత్రిఅంతా అతిభయంకరమైన యుద్ధం జరిగిందట.

ఫలెయిసీకి దక్షిణంగా తూర్పుదిశన విజృంభిస్తున్న బ్రిటిషుసేనలు లీమెన్సిల్ సిమానను వశపరుచుకున్నవి. లీమెన్సిల్ లిన్యూ పట్టణానికి ఐదున్నర మైళ్లలో వున్నది.

జర్మనులు సీన్‌నదిపైగా వెర్నాన్‌నుంచి సముద్రంవరకు ఒక పరుగుదీస్తున్నారనీ, నదిని 12 మొదలు 20 స్థానాలలో దాటుతున్నారనీ 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. ఈ పలాయనానికి జర్మనులు తాళ్లవంతెనలను, చిన్నపడవలను చిక్కనవాటిని చిక్కినట్లు ఉపయోగిస్తున్నారు. మిత్రసేనలు లినాబట్ ట్రిజ్ హెడ్‌ను వశపరుచుకున్నవి.

బ్రెస్టు, లా ఓరియంట్ లపద్ద యుద్ధగమనంలో మార్పేమీలేదు.

ఫలెయిసీ చక్రబంధంలో బ్రిటిషు, కెనడియన్ సేనలు శత్రుసేనను ఊచకోత కోస్తున్నవి. మిత్రసేనల కలయికతో చక్రబంధం పూర్తి అయింది. చక్రబంధాన్ని భేదించి బయటపడడానికి జర్మనులు ప్రయత్నించి విఫలులైనారు. ఇంకొక 24 గంటల వ్యవధిలో ఈ జర్మన్ సేనల పీకమీదవి మిత్రసేనలు ముందుకు పురోగమించవచ్చు.

మిత్రసేనలు ఛాంబొయిస్‌పద్ద కలుసుకుని ఫలెయిసీ చక్రబంధాన్ని పూర్తిచేసినవి. ఛాంబొయిస్ ఫలెయిసీకి 14 మైళ్లు ఆగ్నేయంగా వున్నది.

పాంజెర్ దళాల నాశనం

నార్మండీ రంగంలో పోరాడిన 7 జర్మన్ పాంజర్ దళాలలో మూడున్నర దళాలు నాశనంచేయబడినవని మిగతావి కూడా నాశనంకానున్నవనీ మిత్రసైన్యోద్యోగి తెలుపుతున్నాడు.

ఫ్రెంచి గెరిల్లాదళాలు హాట్‌సావాయ్ మండలాన్ని పూర్తి శత్రుఆక్రమణ నుంచి విడిపించినవని స్విస్-ఫ్రెంచి సరిహద్దునుంచి 'న్యూజర్ జైటంగ్' విలేఖరి వ్రాస్తున్నాడు. అక్కడి దుర్గంగోల్లాంకు పూర్తిగా లొంగిపోయింది. ఫ్రాన్సు మొత్తంలో మూడోవంతులో ఫ్రెంచి సైనికులు యుద్ధసంరంభం సాగిస్తున్నారు.

కరఫ్యూ ఉత్తర్వు

"బాహ్యతారహితమైన వర్గాలవారు పారిస్‌లో జర్మనులపై తిరుగుబాటు సాగిస్తున్నారు. ఇట్టి తిరుగుబాటును దయాదాక్షిణ్యరహితంగా అణచివేస్తాము. అనవసరపు రక్తపాతానికి దారి తీయవద్దు. రాత్రి 9 గంటల మొదలు ఉదయం 7 గంటలవరకు కర్ఫ్యూ ఉత్తర్వు అమలులో వుంటుంది" అని పారిస్ ప్రజలకు జర్మన్ సేనాని ప్రత్యేక ప్రకటనద్వారా హెచ్చరిక చేస్తున్నాడు.

గవర్నరు డ్యూయి ప్రకటన

1 వ పేజీ తరువాయి

తలనేస్పరుప ప్రయత్నింపరాదు. ఈపనిని విజయము పొందిన నాల్గు రాజ్యములవారు చేసికొను స్థిరమైన సైనిక ఒడంబడికకు సమంటు నీతిబాహ్యమైనపని. ఇట్లు చేసితిమేని ఏ ఆశయములకై మనము పోరాడుచున్నామో ఆయాశయములను నిరాకరించినవారమగుదుము. కోటానుకోట్ల ఆమోకసులు ప్రపంచాధిపత్యము నెరపు నుద్దేశ్యముతో పోరాడి మరణించుటలేదు; స్వాతంత్ర్యకాంక్షులను ప్రజలు మనయిష్ట ప్రకారము చేయవలెనను వాంఛతో పోరాడుటలేదు. మన స్వీయస్వాతంత్ర్యముకొరకును ప్రపంచములో నెచ్చట నివసించు ప్రజలెవరును సరే తమ కంటె బలీయులను జాతులవారి ఒత్తిడి లేకుండ, శాంతముగా స్వతంత్రముగా జీవించు హక్కును శాశ్వతముగా స్థాపించుటకును మనము పోరాడుచున్నాము.

అమెరికను లెందుకు పోరాడుచున్నారు

సమానత్వమునందును, చిన్న జాతుల యొక్కయు, మైనారిటీల యొక్కయు హక్కులయందును అమెరికనుల మనసునకు సంపూర్ణమగు నమ్మకము కలదు. ఏ దేశమునందు నివసించువారైనను సరే, మానవులందరును సమానులనియు, గౌవనీయులనియు మనము నమ్ముచున్నాము. స్వాతంత్ర్యమునకు మనకెట్టి హక్కుకలదో వారికిని అట్టి హక్కుకలదని నమ్ముచున్నాము. మనముగాని, ఏ యితర రాజ్యముగాని వారి భవిష్యత్తును నిర్ణయించు హక్కు కలిగి యున్నామని నమ్మటలేదు. ఈ సిద్ధాంతములకే మనము జయప్రదముగా ఈ యుద్ధమును సమాప్తి చేయుటకు పోరాడుచున్నాము ఏ వాల్గు రాజ్యములవారైనను బలప్రయోగముపల్ల ప్రపంచాధిపత్యము నెరపినందువల్ల యేర్పడు శాంతి నిష్ప్రయోజనమైనది ఇట్టి శాంతికై మనము ఈ సిద్ధాంతములను అపహాస చేయవీలులేదు. అధికారకాంక్ష యను గోతిలో మనము పడరాదు. స్వేచ్ఛ, సమానత్వము, న్యాయముపైనాధారపడు శాంతిని ప్రపంచములో శాశ్వతమనుగా నెలకొల్పుటకు గౌరవనీయులను, సర్వస్వతంత్రులను అగు జాతులవారు పరస్పర సహకారము సమష్టిప్రయత్నము చేసికొను క్రొత్త పై అంతస్తుకు మనము పోవలెను.

మన మేర్పరుపదలచు అంతర్జాతీయ ప్రతిష్ఠాపనలో అన్ని జాతులవారికి సంపూర్ణహక్కు లుండునని వాగ్దానముచేయవలెను. ఇట్టి ప్రతిష్ఠాపనకు సైనికబలము నేపక్షపాయముగా నుండవలెను గాని యజమాని పాయముగా నుండరాదు. స్థిరమైన శాంతి యేర్పడవలసినయెడల ప్రపంచ ప్రజలందరు సోదరులను భావ మేర్పడవలెను. ఇట్టి భావ మేర్పడుటకిదియొక్కటే సాధనము బ్రిటను, రష్యా, చైనా, అమెరికాదేశములమధ్య జరగనున్న సభ, ప్రపంచాధిపత్యము నెరపుటకు స్థిరమైన నాల్గు రాజ్యాల సైనిక ఒడంబడిక చేసికొను సూచనలకు ప్రాముఖ్యమొసంగి శాంతికై వాస్తవమైన ప్రపంచ ప్రతిష్ఠాపనము నేర్పరుచుపనికి బూనుకొనినియెడల మహానర్థము వాటిల్లును.

కార్డెల్ హల్‌గారి జవాబు

డేవీగారి ప్రకటనకు సమాధానముగా అమెరికా విదేశాంగమంత్రి కార్డెల్‌హల్ గారీక్రింది ప్రకటనము గావించిరి.

తన ప్రకటనలో డేవీగారు వెలిబుచ్చిన భయములు కేవలము నిరాధారములని గవర్నర్ డేవీగారు నమ్మరచ్చును. నాల్గు రాజ్యములవారు సైనిక ఒడంబడిక చేసికొని తక్కిన దేశములవారిని స్థిరముగా లొంగదీయ సంకల్పించుచున్నారు అని డేవీగారు ప్రకటించిరి. కాని ఈ ప్రభుత్వముగాని, మాకు తెలిసినంతవరకు ఏ యితర ప్రభుత్వముగాని యిట్టి యేర్పాటుచేయ సంకల్పించుటలేదు

జాతికొమములను దేశముల సమానత్వమునై నాధారపడు ఒక అంతర్జాతీయ సంస్థయుండవలెనియు, అంతర్జాతీయ శాంతిధ్రతల రక్షణకై యిట్టిదేశముల వారందరికి సదరు సంస్థలో సభ్యత్వముండవలెననియు మా సోక్ ప్రకటనలో ఈ 4 రాజ్యములవారు స్పష్టముచేసియుండిరి. ఈ ప్రకటన యభిప్రాయమును కార్నెల్లీగారు తమ తీర్మానములో పొందుపరిచిరి. ఈ తీర్మానము అమెరికా సెనేటు సభలో 85-15 వోట్లచే నామోదింపబడియుండెను.

మాస్కో ప్రకటనలోను, సెనేటు తీర్మానములోను సంకల్పింపబడిన సంస్థ నేర్పరచుట కొట్టి శత్రుశక్తుల నవలంబింపవలెనను విషయమును చర్చింప మాస్కో ప్రకటనలో సంతకములుచేసినవారు డుంబార్టను ఓక్సులో సమావేశము కానున్నారు. ఈ సభ త్వరలో జరుగనున్న మహాసభకు ఉపక్రమణికగానున్నది. ఆ సభలో మిత్రమండలి దేశముల వారందరును చిన్న పెద్ద తారతమ్యము లేకుండ శాంతి కాముకులను యికర దేశముల వారును పాల్గొనెదరు. ఇందులు విరుద్ధమైన వార్తలు యెంతమాత్రము నిజములు కావు.

డా॥ అంబేద్కరుతో సంప్రదించవలెను

బొంబాయి నిమ్నజాతుల సభలో తీర్మానం

బొంబాయి, ఆగస్టు 20: నేడు బొంబాయి నిమ్నజాతుల ఫెడరేషను యాజమాన్యము క్రింద ఒక సమావేశము జరిగెను. ఆ సమావేశములో, గాంధీజీ నిమ్నజాతులనుద్దేశించి. "అఖిలభారత నిమ్నజాతుల ఫెడరేషను" నాయకుడు శ్రీ అంబేద్కర్‌గారిని పిలువనంపి, నిమ్నజాతుల ప్రజల యొక్క కోర్కెలను తెల్సుకోవలసిన ఆవశ్యకతను తెల్పుచూ ఒక తీర్మానము గావించిరి. భారతదేశపు జాతీయ జీవితంలో అఖిలభారత నిమ్నజాతుల ఫెడరేషను ఒక ప్రత్యేక తెగఅని కూడా యీతీర్మానము తెల్పుచున్నది.

ఇత్తడిసామానుల ధరలు

పీశె రూ 7-11-0 నిర్ణయము

ఢిల్లీ, ఆగస్టు 20: ఇండియా ప్రభుత్వంవారు విడుదలచేసిన ఇత్తడిరేకులతో తయారుచేయబడిన గిన్నెలు వంట సామానుల ధరలు ప్రభుత్వంవారు కంట్రోలు ఆర్డినెన్సు ప్రకారం నిర్ణయించిరి గవర్నరులు పౌను 1 కి రూ 2 నుండి 2-4-0 వరకు గలవని ప్రకటించబడెను. ఈ ధరలు గిన్నెలపై ముద్రించవలెను.

ఇత్తడిలోహంనుండి తయారయిన గిన్నెలకు ధర కంట్రోలు చేయబడలేదు. వాటియొక్క గరిష్ఠధర అధికలాభాల నిరోధం ఆర్డినెన్సు ప్రకారం పౌను రూ 2 9-0 చొప్పున (పీశె 7-11-0 అనును) నిర్ణయింపబడినది. కాని కొన్ని రకాలు యింతకన్న తక్కువ ధరకు అమ్ముడుపోగలవు.

తపతీనది వరదలు

సూరతు, ఆగస్టు 18: సూరతు ప్రాంతంలో వర్షాలు అధికంగ కురియటంవల్ల తపతీనది నూరుఅడుగుల ఎత్తున ప్రవహించినదనియు, పెక్కుగ్రామాలు జలమయమైపోయినవనియు, బొంబాయి సూరతు రైల్వేలైనుకు గండుపడినదనియు, పంటలకు అధికముగ నష్టం కలిగినదనియు వార్తలు వచ్చినవి. రైలుమార్గం రిపేరు చేయబడినదనియు, బండ్ల రాకపోకలు యథాప్రకారం జరుగుచున్నవని నేడు మధ్యాహ్నం వార్తవచ్చినది. రెండు దినాలలో దాదాపు 8 పరుగులు వర్షంపడింది.

పట్టణ వార్తలు

మదరాసు మెడికలు కౌన్సిలు

అగస్టు 21: మదరాసు మెడికలు కౌన్సిలుకి క్రొత్తగా ఎన్నుకొనబడిన ప్రథమ ఉద్యోగేతర అధ్యక్షులు డా. వి. రామకామతుగారికి ఎల్. ఎం. పి. వైద్యుల సంఘంవారు బిందుచేసిరి. ఆ. భా. మెడికలు కౌన్సిలులో ప్రభుత్వోద్యోగులు చేరరాదని ప్రభుత్వంవారు ఉత్తరవు చేయుట దురదృష్టమనియు ఆనిషేధం తొలగించమని ప్రభుత్వాన్ని మోకాలి వేడుకోరాదనియు, వారే పోరాటము సత్తువుంటే దిద్దుకోవాలనియు రామకామతుగారనిరి. డా. అనంగరావారి, డా. వెంకప్ప, డా. యు. కృష్ణరావు, భుజంగరావుగార్లు ఉపన్యసించుచు ప్రభుత్వోద్యోగులను వైద్యులు ప్రైవేటువైద్యులు సోదరులవలె నుండవలెనని.

కస్తూరిబా స్మారకనిధి

కస్తూరిబా స్మారకనిధి వసూలు చేస్తున్న శాఖా సంస్థలన్ని గూడ వాగ్దానాలు చేసిన వారిపద్ద త్వరగా వసూళ్లు చేసి, నిర్ణీత కాలంలో కోటా వసూలు పూర్తి చేయాలనియు, కూపను టిక్కెట్లకు దరఖాస్తులు 25 తేదీలోగా పంపాలనియు, 31 తరువాత టిక్కెట్లు పంపుటకు వీలుండదనియు, ఆంధ్రరాష్ట్ర కేంద్రకార్యాలయం వారు ప్రకటించుచున్నారు.

ఇ. సి. పుడు ఎ. సి. ఎస్. గారు రిసెప్షన్ బోర్డు సభ్యులు దీక్షకై జనరలు ఆస్పత్రిలో చేరిరి.

ర

కొనబోయే ముందు 5 విషయాల్ని ఆలోచించండి



ఈనాడు 5000-కు పైగా టి. వి. ఎస్. ప్రొడ్యూసర్ గాస్ ప్లాంటులు అమలులో వున్నాయి. టి, వి. ఎస్. గాస్ ప్లాంటు ఇంత ప్రచారంలో వుండడానికీ, కారుల యొక్క, ట్రక్కుల యొక్క యజమానుల దీనినే కావాలనడానికీ ఈ డిజైను, దీని పనితనము కారణాలు. కాబట్టి ప్రొడ్యూసర్ గాస్ ప్లాంటులు మీరు కావలసినప్పుడు టి. వి. ఎస్. మోడల్సును గురించి తెలుసుకొనడం మీకు లాభదాయకం.

టి. వి. ఎస్. విలక్షణాలు

★ స్టాండర్డుగా చెయ్యబడిన భాగాలు
★ స్పెషల్ టి. వి. ఎస్. గాస్ మిక్సింగ్ వాల్వ్
★ పనిచెయ్యడంలో అతితక్కువ ఖర్చు
★ ఎక్స్ట్రా లార్జ్ హాపర్
★ స్పెషల్ క్వాలిటీగల దళసరియైన ఫైర్ బ్రిక్ లైనర్, డ్యూరల్ అన్ని లేపును గల జనరేటరు.

ఇండియా అంతటా సేల్స్ TVS అండ్ సర్వీస్ ఏజంట్లు

టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్
మధుర అండ్ మద్రాస్

మీ పనివాండ్రకు మీరు చేయు ఉపకారములు



ఎన్నియో యున్నవి. అందు ముఖ్యమైన వాటిలో ఒకటి వారిని భీమా చేయడమే. వారు సంపాదించు మొత్తమునుండి వారే భీమా చేసుకొనడము వీలుకాదు. అయినను, యజమానులగు మీరు వారిపేర పాలిసీలు తీసి, కొద్దిగా ప్రీమియములు కట్టి వారియొక్క జీవితకాలమును సంతోషముగా యుండునట్లు చేయవచ్చును. అందువలన మీపైన వారికియుండు మర్యాదయు, అభిమానమున్ను, ఇనుమడించుననుటలో సందేహము లేదు. అట్టి భీమాలకు తగిన కట్టుదిట్టములు ఏర్పరచియున్నాము. వివరములకు మాకు వ్రాయుము.

యునైటెడ్ ఇండియా
ప్రొవిడెంటు ఎస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు"
ఎస్ప్లనేడ్, : : మదరాసు.

హిందూపురంలో ప్లేగు

10 వేల మందికి ఇనాకులేషన్లు

హిందూపురం, ఆగస్టు 20: హిందూపురములో జూలై మాసము 23 వ తేదీన ప్లేగువ్యాధి అగుపడి యిప్పటికి 53 మందికి తగిలి 35 మంది మరణించిరి. పురములో 11 వ వార్డులో ప్రజలు వదలి వెళ్లిన తర్వాత మరెచ్చటనూ వ్యాధి వ్యాపింపక 4 వ వార్డులో (అది ఆంధ్రకాలనీ) మాత్రమే తీవ్రముగా వ్యాపించి యున్నది. ఇది వరకు 10 వేల మందికి ఇనాకులేషన్లు వేయబడినవి.

పరిసరములలో కలరా

హిందూపురం, ఆగస్టు 17; హిందూపురములో ప్లేగు వ్యాధి రానురాను అధికమగుచున్నదిగాని తగ్గలేదు. మహమ్మదీయులు, ఆంధ్రకాలనీలలో తీవ్రముగానున్నది. కొన్ని వీధులను ప్రజలు పూర్తిగా వదలివేసినారు. శాయశక్తులా ఆరోగ్యశాఖవారు పై వ్యాధి నిరోధానికి కృషిచేయుచున్నారు. సుమారు 8000 మందికి యిదివరకు పురములో ఇనాకులేషన్ వేసిరి. 15 వ తేదీ నాటికి ప్లేగు 47 మందికి తగిలి 32 మంది చనిపోయిరి. ప్రతినిత్యము కొత్త కేసులు ఆవుతూవున్నవి. పులిమీద పుట్ర అన్నట్లు హిందూపురం తాలూకాచుట్టు ప్రక్కల తాలూకాలలో కలరా వ్యాధి పూర్తిగ వ్యాపించినది. మైసూరు సరిహద్దులలో ప్లేగువున్నది. కదిరి, పెనుగొండ తాలూకాలలో కలరా వ్యాపించి యున్నది. (స్వ వి.)

ఉలవల ధర బస్తా రు 20 లు వుండాలి

ప. గో. జిల్లా రైతుసంఘం తీర్మానం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 19: ఉలవల ధర బస్తా 20 రూపాయలకు కంట్రోల్ చేయవలెననీ, పొట్టిపట్టి మిచ్చి ఎగుమతి నిషేధం పోవాలనీ, లోక్ ఆప్షి కేషన్ ఫారాలు ఏడుగాక ఒకటేవితే బాగుండుననీ సూచిస్తూ నారాయణపురంలో జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘ సభలో తీర్మానించారు ఉద్దరాజు సూర్యరాజుగారు అధ్యక్షత వహించిరి.

బెజవాడ చేతికాగితం పరిశ్రమ

బెజవాడ, ఆగస్టు 20: నేటి సాయంత్రం మద్రాస్ గవర్నరు వెంకాజీగారితోపట్టు చేతికాగితం పరిశ్రమ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి ఉత్పత్తి అయ్యే కాగితం రకాలను చూచి మెచ్చుకున్నారు. ఇక్కడికి రాకపూర్వం పురపాలక సంఘ అధ్యక్షులు డా॥ గోపాలరాజులు నాయుడుగారు గవర్నరుగారికి అల్పాహారవిందు చేశారు.

తూ॥ గోదావరిజిల్లా నుండి బెల్లం ఎగుమతి నిషేధం

రాజమహేంద్రవరం, ఆగస్టు 19: పైన్నీలకు ఎగుమతి చేయరాదని ఆగస్టు 15 వ తేదీన కలెక్టరు విధించిన నిషేధం మూలాన ఈ జిల్లాలో 10 లక్షల రూపాయలకు పైగా విలువగల 3 లక్షల బెల్లపు బుట్టలు నిల్చిపోయినవి. నిషేధం తొలగింపజేయవలసిందని పై అధికారులకు విజ్ఞప్తులు చేయబడినవి.

రేషనింగ్ బియ్యం ముక్కచవన వేస్తున్నవి. బియ్యంలో తెల్లపురుగులు విశేషంగా వుంటున్నవి. (స్వ వి)

కృష్ణా రైతుల మెమొరాండం

చెన్నపట్నం, ఆగస్టు 19: నందిగామ ప్రసాదరావు, కాట్రగడ్డ రాజగోపాలరావు గారలు మద్రాసు సివిల్ సప్లైస్ కమీషనరు స్కాట్ బ్రౌన్ గారిని కలుసుకొని, ధాన్య సేకరణ విధానంలోను, ధాన్యం ధరల విషయంలోనూ కృష్ణాజిల్లా గ్రెయిన్ పర్చేసింగ్ ఆఫీసు అవలంబిస్తున్న పద్ధతులవల్ల రైతులకు కల్గుచున్న యిబ్బందులను గురించి మెమొరాండం సమర్పించారు.

ధాన్యసేకరణ విధానం పట్ల అసమ్మతి

నిడుదవోలు, ఆగస్టు 19: ప్రస్తుతం ప్రభుత్వం అవలంబించ దలచిన ధాన్య సేకరణ విధానం రైతులకు చాల నష్టదాయకమనీ, రాబోవు రాష్ట్ర ఉత్పత్తిశాఖ సభలో ఈ సంగతి చర్చకు రాగలదని బం. రా. రైతు సంఘ కార్యదర్శి యస్. వి. సుబ్బయ్య గారు వ్రాస్తున్నారు.

రైస్ మిల్ బెల్టులాగుచుచే ఆకస్మిక మరణం

రాజమహేంద్రవరం, ఆగస్టు 19: కడియపులంకకు ఇంజనీయరింగ్ ప్రదర్శనకు మధ్య 17 వ తేదీన బెల్టు చేలాంబడి మరణించెను. (స్వ. వి)

ఎం. ఎస్. ఎం. రైల్వేపనివార్ల వార్షిక సభ

రైల్వే స్టేషన్ 1, 2, 3, 4. తేదీలలో జరుగునని ఆహ్వానసంఘకార్యదర్శి తెలియజేస్తున్నారు.

విశాఖపట్నంలో కలరా

నివారణకై యేర్పాట్లు

విశాఖపట్నం, ఆగస్టు 18; విశాఖపట్టణమున కలరా ప్రబలముగా ఉన్నందున దాని నివారణకై యేర్పాట్లు గావించుటకు శ్రీ నెల్లా కలక్టరుగారు స్థానిక ప్రయివేటు డాక్టర్లనందరను పురపాలకసంఘ కార్యాలయమున మొన్నటికిరోజున సమావేశ పరచిరి. సమావేశమునకు డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, మునిసిపల్ హెల్త్ ఆఫీసరు, మునిసిపల్ కమీషనరు, ఛైర్మన్ మున్నగువారు కూడ విచ్చేసిరి.

స్థానిక గవర్నమెంటు కింగ్ జార్జి హాస్పిటలులో కలరా రోగులను 30 మందికంటె యెక్కువగా చేర్చుకొనుటకు వీలులేదని అధికారులు చెప్పుటవల్ల కలరారోగుల చికిత్సకై పట్నంలో పవర్ హౌస్ (Power House) న కెరుగుగా ఒక ప్రత్యేక వైద్యాలయమును 60 మంచములతో యేర్పాట్లుచేయుటకు నిశ్చయించిరి. కలరా పట్నంలో పూర్తిగా అణగిపోయే వరకు స్థానిక మునిసిపల్ హాస్పిటల్సు మూసివున్న మూయుటకు నిశ్చయించిరి కొత్త కలరావైద్యాలయమునకు ఒక ఏ. ఆర్. పి మెడికల్ ఆఫీసరు, ఇద్దరు మునిసిపల్ డాక్టర్లు, ఒక మెడికల్ ఆఫీసరు చికిత్స గావించుటకు నియమింపబడిరి. ఈ వైద్యాలయము పురస్కార సంఘంవారి దేనేటినండి తెరువబడినది. కొంతమంది రోగులు నేడు చేర్చబడిరి.

పట్నంలో ఇనాక్యులేషనులు

స్థానిక ప్రయివేటు డాక్టర్లు నలుగురు పట్నంలో అయిదారు కేంద్రములందు పౌరులకు ఇనాక్యులేషనులు చేయుచున్నారు. నిన్నటివరకు 3262 మంది పౌరులకు ఇనాక్యులేషనులు చేసిరి. 15, 16, 17 తేదీలలో సాయంత్రం 5 గంటలు మొదలు 7 గంటలవరకు ఏ. ఆర్ పి వారి సహాయముతో పౌరులకు కలక్టరుగారి సూచనల ప్రకారం ఇనాక్యులేషనులు చేయుటకు నిశ్చయించిరి.

కలరావల్ల చావులు

జూలై 24 వ తేదీ మొదలు ఆగస్టు 15 వ తేదీ వరకు 204 మందికి కలరా తగిలినదనీ, 101 మంది మరణించిరనియు అధికారికత్వా తెలియుచున్నది.

మొత్తంమీద స్థానిక ప్రయివేటు డాక్టర్లు, మునిసిపల్ ఆరోగ్యశాఖవారు కలరానివారణకై యెక్కువగా పాటుపడుచున్నారు.

గుంటూరు జిల్లాలో మసూచికం

నిడుబ్రోలు, ఆగస్టు 18: ఈ ప్రాంతమున గల నందాలులో మసూచికము జాస్తిగా యున్నట్లును, దాదాపు 30 మందికి పోసినట్లును 10 మంది చనిపోయినట్లు వార్త తెలిసింది. మసూచికము, తట్టపర, ఆటలమ్మ వ్యాధులు ప్రబలంగా వున్నట్లు తెలుస్తున్నది. స్వ వి.

అదనపు చార్జి వాపసు చేయవలెను

రైల్వే అధికారులకు శ్రీహరిరావుగారి నోటీసు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 19: తమకు తాడేపల్లిగూడెం స్టేషనులో టిక్కెట్టు కొనకనందున, అది లేకనే రైలెక్కగా దగిలిన ట్రావెలింగ్ ఇన్స్పెక్టరు వసూలు చేసిన డబుల్ చార్జీ అన్యాయమనీ, అది తాడేపల్లిగూడెం స్టేషనుకు మరల వచ్చి రాబట్టిగానీ లేక రైల్వే కంపెనీ అచ్చుకొనిగాని అదనంగా వసూలుచేసిన తమ డబ్బు తమకు వాపసుచేయవలెననీ శ్రీ సూరంపూడి శ్రీ హరిరావుగారు నిన్న యం. యస్. యమ్. రైల్వే కంపెనీవారికి ఒక నోటీసుపంపిరి. తాడేపల్లిగూడెంలో బుకింగ్ ఆఫీసులో టిక్కెట్లు సరిగా ఇవ్వక, స్టేషనుమాష్టరు ఇష్టం వచ్చిన వారికి ఇవ్వడంవల్ల ఈ గొడవ ఏర్పడుచున్నదని వారు ఆ నోటీసులో తెలియజేసిరి.

గుంటూరు జిల్లా పత్రికా రచయితల సభ

గుంటూరు, ఆగస్టు 18: గుంటూరు జిల్లా పత్రికా రచయితల సమావేశము ఈ దినము ఇండియన్ రెడ్క్రాస్ ఆఫీసులో శ్రీయుత పరిగి. హనుమంతరావు బి ఎ, గారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ వి. వి. పున్నయ్యశాస్త్రి, అధ్యక్షులుగాను, జొన్నపల్లి సోమయాజులుగారు ఉపాధ్యక్షులుగాను, పరిగి, హనుమంతరావుగారు కార్యదర్శిగాను, పింతలసాంబి, జంగపేశ్వర్లు బి. ఎ, గారు సంయుక్తకార్యదర్శిగాను, మరి 14 మంది కార్యనిర్వాహక సభ్యులుగాను ఎన్నుకోబడిరి.

గుంటూరుజిల్లా అధికారులు మంచి కరము సియ్యము డిపోలకు రవాణా చేయనందుకు, కావలసిన కంటె నెక్కువ ప్రజలకు కార్డులనియకు, జిల్లా అధికారుల అన్యాయాన్ని నిరసించదగినది.

నేత పరిశ్రమ

విచారణ సంఘం

చేనేతపారిశ్రామికుల ప్రాతినిధ్యం

అవసరమని చే. నే. ప్రా. సంఘకార్యవర్గం కోర్కె

మంగళగిరి, ఆగస్టు 19: మద్రాసుప్రభుత్వం ఏర్పాటుచేసిన యుద్ధానంతర నేత పరిశ్రమ విచారణ సంఘంలో చేనేతపారిశ్రామికుల ప్రతినిధులు లేకపోవడం, చే. నే. ప్రా. సహకార్యకుల విజ్ఞప్తిని గూడా ప్రభుత్వం గుర్తించకపోవటం శోచనీయమని 15 వ తేదీన ఇక్కడ జరిగిన రాష్ట్ర చేనేతపారిశ్రామిక సంఘ కార్యవర్గం తీర్మానించింది. శ్రీ జాషువ రమాకాంతరావుగారు అధ్యక్షతవహించిరి. వివిధ కేంద్రాలలోని మగ్గాల జాబితాను, టెక్స్టైల్ కమిషనర్ ప్రకటన మేరకు, తయారుచేయించవలెనని స్థానిక, మండల సంఘాలన్నిటినీ హెచ్చరించడమైనది. చరఖాసంఘంతో సంప్రదించి ఖద్దరు వ్యాప్తికి అనువగు ప్రణాళికను రూపించుటకు కాశీ బసవరాజుగారిని నియమించడమైనది. నూలుసరఫరా వర్తకులద్వారా గాక సహకార సంఘాలద్వారా చేయించవలెనని ప్రభుత్వాన్ని కోరడమైనది. చేనేత పారిశ్రామిక విద్యాలయ స్థాపనకై ప్రయత్నములు చేయవలెననితీర్మానించడమైనది. మండపేట సంఘం తరపున రాష్ట్రసంఘ పెద్దలకు రాత్రి గొప్పగా సన్మానం జరిగింది.

సూరు బేళ్ల సూలు బందరుకు అవసరం

2000 మగ్గాలకు పనిలేదు

బందర్, ఆగస్టు 19: బందర్ తాలూకాలో 2000 మగ్గాలు పనిలేక పడివున్నవనీ, తక్షణం నె 10 రు బేళ్లు 50, నె 60 రు నూలు బేళ్లు 50 సప్లయి కావలెననీ కె. వెంకటసుబ్బారావుగారు వ్రాస్తున్నారు. సప్లయి బందరు కోఆపరేటివ్ సంస్థల ద్వారా కావడం ఉచితమని వారు తెలియజేస్తున్నారు.

సహకార పద్ధతిన నూలుమిల్లుల ఏర్పాటు

శ్రీ ప్రగడ కోటయ్యగారి సూచన

చీరాల, ఆగస్టు 19: సహకార సిద్ధాంతములపై నూలుమిల్లుల ఏర్పాటుకు చేనేత పారిశ్రామికులు ఆందోళన సాగించవలెనని శ్రీ ప్రగడ కోటయ్యగారు 14 వ తేదీన ఇక్కడ జరిగిన ఈ ఫిర్కా చేనేత పారిశ్రామికులసభలో ఉద్బోధించిరి. శ్రీ ఆకురాతి రంగనాయకులుగారు సభ కధ్యక్షత వహించిరి. వెంటనే నూలు సప్లయి కావలెననే వివాదములతో సభ మారుమ్రోగెను.

గుంటూరుజిల్లా నూలుకరువు

అక్కడ కోటయ్యగారి రిట్లు వ్రాస్తున్నారు:

గుంటూరు జిల్లాలోగల 26,000 మగ్గములలో 10,000 పనిలేక వున్నవి. చీరాల కేంద్రంలోగల 10,000 మగ్గాలలో 5 వేలకు పనిలేదు. ఇటీవల జిల్లా టెక్స్టైల్ ఆఫీసర్ పర్యటించి ఈ విషయం అంగీకరించారు. వెంటనే 1500 బేళ్లనూలు సప్లయి కావలెను. వారంరోజులక్రిందగా దినుమతి కావలెను. కోటా పద్ధతిని కమిషనర్ వెంటనే ఈ జిల్లాకు అమలు జరుపవలెను.

కడప టెక్స్టైల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

కడప, ఆగస్టు 19: కడప జిల్లా నూలు వ్యాపారస్తులు జిల్లా టెక్స్టైలు కంట్రోలు ఆఫీసరుగారి అధ్యక్షతను 17 తేదీ సమావేశమై యీక్రింది తీర్మానములు గానించిరి. జిల్లా యందు గల 28,000 చేనేత మగ్గాలకు కనీసం 2000 బేళ్లు నూలు ప్రతి నెలకు కావలయును గనుక, ఆయా కేంద్రాలకు అవసరమగు నెంబర్లనూలు యిందు వంట పంపిన జాబితాప్రకారం వెంటనే మిల్లులనుండి పంపుటకు యేర్పాటుచేయుటకు సిసనదిగా రాష్ట్రీయ టెక్స్టైలు కమీషనరుగారిని కోరడమైనది. రాష్ట్రీయ కమీషనరుగారు ప్రకటించిన సక్రమనూలు పంపకవిధానమునకు పూర్తిగా తోడ్పడ తీర్మానించడమైనది. ఈ జిల్లాకు ఒక టెక్స్టైలు అడ్వైజరీ కమిటీని 25 మెంబర్లతో టి యేర్పరచు మూ తీర్మానించడమైంది.

శ్రీ స్వామినాథన్ కేసు

రాజమహేంద్రవరము, ఆగస్టు 19: రేపన్న జడ్జిగారికి జ్వరము వచ్చుటచే నిన్న శ్రీ టి. యస్. స్వామినాథము ఐ. సి. యస్. గారి కేసులో విచారణ జరుగలేదు. స్వ. వి.

ఆంధ్రగ్రంథాలయ సమావేశము

ఏలూరి సాంఘికమందిరంగారు ఇట్లు వ్రాస్తున్నారు. ఆం. గ్రం. సంఘ సభ్యులు, ఆం. గ్ర. పాఠశాలయందులు, వయోజన విద్యాజన ప్రచార సంస్థలు ప్రచారకులు, గ్రంథపాలకులు, గ్రంథాలయ శిక్షణలు అంధ్రగ్రంథాలయమహాసభకు ప్రతినిధులుగ రావచ్చును.

నవాబు బహదూరు యార్జంగు ఆకస్మిక మరణం

సంజాయితీకి తావులేదని నైజాము ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు (డక్కన్), ఆగస్టు 18; నవాబ్ బహదూరు యార్జంగుగారి ఆకస్మిక మరణాన్ని గురించి నైజాము ప్రభుత్వంవారు ఈ క్రింది ప్రకటన చేసిరి:

నవాబ్ బహదూరు యార్జంగుగారి ఆకస్మిక మరణం విషయమై ప్రభుత్వంవారు ప్రజలకు ఈ క్రింది సంగతులను తెలియజేయగోరుచున్నారు. సదరు మరణము జరిగిన రాత్రే పోలీసులు సంప్రదాయానుసారంగా విచారణ జరిపి మరణ సమయంలో దగ్గర ఉన్నవారందరివద్దా, దగ్గరి బంధువులవద్దా, ఇంకా ఇందుకు సంబంధించిన వారందరివద్దా కూడా యథానిధిగా వాంగ్మూలాలు తీసుకొన్నారు. లాభనష్టాలు గల ఈ విచారణమాత్రమే కాక, ప్రజాజీవితంలో నవాబ్ బహదూరుగారు ఆక్రమించియుండిన హోదాదృష్ట్యా, దేశమూల మూలలనుండి వచ్చిన విజ్ఞాపనలను బట్టి కూడా ప్రభుత్వంవారు ప్రత్యేకముగా వేరే విచారణకూడా జరిపించారు. మరణించుటకు కొద్దిసేపుముందు బహదూరుఖాను పొగపీలుస్తూవుండిన పంకాను రాసాయనిక పరిశోధకులకు పరీక్షనార్థమై పంపి చూచినారు. ఈ యాధారపు విచారణను బట్టి తేలినట్టిన్ని, ప్రభుత్వంవారికి తృప్తికరంగా ఉన్నట్టిన్ని పర్యవసితార్థ మేమంటే నవాబ్ బహదూరుగారి మరణం అసహజమైన పరిస్థితులలో అసహజమైన కారణంవల్ల జరిగిందని సందేహ పడడానికి ఆధారం లేశమాత్రమూ లేదు" (రా. ప్రె)

రాజమహేంద్రవరం: కొత్త చైర్మన్ శ్రీ సోమిన క్షౌమేశ్వరరావుగారి గౌరవార్థము శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారు 18 వ తేదీని, మోడరన్ హిందూ హోటలులో అల్పాహారవిందు నొసంగిరి.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

'ROVER FOUNTAIN PEN FREE"

"SUN-SHINE" is an excellent wonderful tonic for health, Vigour, and Vitality. If you are weak and run down to old age at 30-40, put this great scientific invention to the test, it will make you a man of true spirit, healthy and full of driving force. You can be young by taking SUN-SHINE. Try today and enjoy the real pleasures of life. No price for youth and no youth for price. Simply to popularise in all over India we have fixed Rs. 4/- per bottle only, postage free. A "Rover Fountain Pen", England made with 14-Ct. gold nib will be given to the first few purchasers of every town. But the prize will be given to him, who will distribute our hand bills in the town according to the fixed instructions which we send with the medicine.

Note: See the remark of 'First, Purchaser" on the V. P. Parcel, so that you may be entitled to get the pen free above. Send order, to-day for medicine, SUN-SHINE, as tomorrow may be too late. Such chance comes rare in life. Write in English only, order to:- — 5-(2-69)

THE EUROPEAN SCIENCE INSTITUTE,
FEROZEPUR CITY (N. INDIA)

ఎప్పుడూ పడిపోని ఒకే ధర

మీరు యుద్ధకాలపు ధరలను కలయ చూడండి; పృథ్వీ ప్రభావం గలవారు రెండు డబ్బును వినియోగించిన బంగారం, వెండి, నగలు, ఇష్టువాకర్లు, తయారయిన సామానుల ధరలను చూడండి! అప్పుడే దేశంలో అనేకచోట్ల ఆ ధరలు రగ్గిపోతున్నవి. మరింత ఇంకా ఎక్కువగా పడిపోయేటట్లు కనబడుతున్నవి; డబ్బుతో భాగ్యం పోతుంది. యుద్ధానంతరం ఎప్పుడూ ఇట్లా జరుగుతుంది.

అటువంటి సాహసపు పెట్టుబడుల జోలికి పోవద్దు. మీరు నిల్వచేసిన ధనాన్ని అన్నివిధాలా భద్రమయిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లలోకి మారుస్తున్న వేలకొద్ది వివేకవంతులలో ఒక్కరుగా ఉండండి, ఒక నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్టు ఖరీదు రూ. 10 లే, అయితే, 12 ఏళ్ల తర్వాత ఒక్కొక్కదాని విలువ పూచీగా రూ. 15 లు అవుతుంది.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను మొదటి మూడేళ్ల తర్వాత ఎప్పుడయినా రొక్కంగా మార్చుకోవచ్చు. ఈ సర్టిఫికెట్లపై ఇన్ కంటాక్సు లేదు. ప్రతి పెట్టుబడిదారున్ను రూ. 5,000/-లకు మించకుండా ఈ సర్టిఫికెట్లను కొనవచ్చును.

మీరు నిల్వచేసిన ధనాన్ని
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద
పెట్టుబడి పెట్టండి.
మీ ధనం భద్రంగా వున్నదని గ్రహించండి.
నేడే ప్రారంభించండి!

రిజిస్ట్రేషన్ - తెలివిగల ముందుజాగ్రత

అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో నివసించేవారి సౌకర్యంకోసం, లక్నోలో యు. పి. పోస్టు మాస్టర్ జెనరల్ అధికారం క్రింద ఒక సెంట్రల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు తెరవబడ్డది. దీనిలో, డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, పోస్టాఫీస్ క్యాష్ సర్టిఫికెట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కలవారు తమ సర్టిఫికెట్లను ఉచితంగా రిజిస్టరు చేయించుకోవచ్చు. ఇందువల్ల, ఒకవేళ సర్టిఫికెట్లు పోయినా, నాశనం చేయబడినా, తమ హక్కును సులభంగా నిరూపించుకోవచ్చు. పూర్తి వివరాలు మీ దగ్గిర పోస్టాఫీసులో తెలుసుకొనండి.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను సేవింగ్స్ బ్యాంకు వున్న ఏ పోస్టాఫీసులోనైనా కొనవచ్చు.

CPU 419

పేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భక్తతతండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి సత్యసమర్థించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీభాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారిది రచించినారు. దళసరికాగితాలు. కాలికో బైండు. రు. 6-0-0 ముందే పంపి రైలుస్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తకం పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

"TONSILO"

"టాన్సిలో" టాన్సిల్సువాపుకు గొంతులోని కండలకు దివ్యమైన చికిత్స.

"ఆపరేషన్ అవసరము లేదు

50 బిళ్ల సీసా ఖరీదు రు 2/8 (పూర్తిగా కుదురుటకు 6 సీసాలు కావలెను) షరతు లేదు — గుణము తథ్యము జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

INDIAN INSTITUTE OF HOMOEOPATHS,
Extensions, — Kumbakonam, S.I.

22-8-44 Telegram Address — "DOVE MARK" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు






నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరినవారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,
వజ్రాపు వ్యాపారము,
బిగ్ బజారు, తిరుచినాపల్లి.

మొగలులకాలంలో ప్రజలు ప్రయాణములకు

ఇనుపగడ్డీలు అమర్చిన చక్రములతో గరగరమని నడచు బండ్లలో ప్రయాణము చేయుటకు విసిగివేసారేవారు.

కాని యిప్పుడో

స్వస్తికా బ్రాండ్ బండ్ల టైర్లు

టోంగా టైరు

మీకు అట్టి భయము తొలగించి మీ బండి సముద్రపు అలలుమాదిరి మెత్తగా నడచునట్లు చేసినవి.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధినగర్, బెంగుళూరు సిటీ.

శ్రీకాకుళంలో వినాయక జననం

శ్రీకాకుళం, ఆగస్టు 20: శ్రీకాకుళం పెద్దరెల్లివీధిలో ఒక రెల్లికులస్త్రీ 18 వ తేదీన 12 గంటలపుడు ఒక ఆడశిశువును కనెను. ఆ శిశువునకు మానవులకు వలె 2 కండుగాక, లలాటమందు ఎలక్ట్రిక్ బల్బువలె యింకొక కన్ను కాస్తించుచున్నది. మామూలు కళ్లు మాత్రం మూసబడియే ముద్దయియున్నవి. నోటిపై పెదవి రెండుగా నుండి పాడవుగా తొండమువలె వ్రేలాడుచున్నది. ఈ విడ్డూరమును చూచుటకు కానీ కానీ టిక్కెటుపెట్టగ, వేనకు వేలు ప్రజలు వచ్చి చూచుచున్నారు. వినాయకవిగ్రహము స్త్రీ ఆకారము కలిగియున్నదని యనుకొనుచున్నారు. శిశువు జీవించియే యున్నది. (స్వ. వి.)

అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు

ధర్మవరం, ఆగస్టు 19: పెలూరిదగ్గర క్యాంపు చేసిన సబ్ డివిజనల్ ఇంజనీర్ గారి ద్వారా, అప్పర్ పెన్నారు ప్రాజెక్టు పని త్వరలో ప్రభుత్వం పూనుకుంటుందని తెలుస్తున్నది. స్వ. వి.

శ్రీ పార్థసారథిస్వామి దేవాలయం ధర్మకర్తగా సి. ఆర్. జగన్నాథంపిళ్లగారను, బోర్డు సభ్యులుగా ఇ. ఆర్. శ్రీరంగాచారి, కె. సి. శేషగోపనుగారలను 18 వ తేదీ జరిగిన సభలో ఎన్నుకొనబడిరి.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 21.

చేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుబోస్తా గిడంగులు) క్రొత్తరకం పెషినవన్ను డిలా ఆఫీసువెం 70-2-0 70-8-0 పేరు పెనగ మూడు (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి పెద్దరకం 165-0-0 ఎక్సుపెల్లర్ పేర్పుటాక్సు తోసహా 167-0-0 168-0-0 పెంకాయమూడు 38 పౌనుగులదన్నా 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరమాండేలు 95-0-0. 105-0-0: అమందము (మిల్ డిలెవరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 11 వ రకం 195-0-0

పత్తిరి: కాన్పురు 47-5-6. 47 6 9 బంగారు, వెండి: వరసను 1 కి (రిల్లరధర) 52 6-0 పెట్టాబంగారు తులం 76 2-0 సీసువెండి తులము 100 కి (రెడి) 135-8-0 తులంవెండి 1 కి 1-6-0.

పేర్పుటాక్సు, ప్రత్యేకం.

నూలు ధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-14-0. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-11-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-7-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-8-0. కొయంబత్తూరు మిల్సు:- నెం. 20½ రంగోడియా (10 పౌ) 13-15-0. 40 నెం. కావుఢేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కోతారి మెదటిరకం (5 పౌ) 18-7-6. 60 నెం కొచ్చిన్ (5 పౌ) 18-7-6. 80 నెం, ఇతర రకాలు (5 పౌ) 25-8-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 37-6-6.

తమకు కావలసినంత శక్తిగల పిల్లలు మాత్రమే బలముగాను, ఆరోగ్యముగాను వుండగలరు. తక్కిన వారి సంగతి అంటారా.....ఏ పనిచేసినా "వున్న కొంచెం శక్తికూడా కోల్పోతూ వుంటారు." మీ కుటుంబమునకు సరియైన ఆహారమును శక్తివంతమైన దాల్డాతో వండి తద్వారా ఆరోగ్యవంతులుగానూ, బలవంతులుగాను వుండగలగటానికి తోడ్పడండి. దాల్డా విటమిన్లతో కూడినదై ప్రకృతి సిద్ధమైన ఆహార పదార్థములను యివ్వగలదు. ఇది చిన్నవారికి విపరీతమైన శక్తిని, ఆరోగ్యమును, దృఢమైన శరీరమును యివ్వగలుగుటలో మిక్కిలి సహాయపడును.

దాల్డా పాకశాస్త్రమను పుస్తకము మీ దగ్గర వుండు కొనుట ఆవశ్యకము (ఇంగ్లీషులో అచ్చువేయబడినది). 150 వివిధ రకములైన ఇండియన్ తినుబండారములు తయారుచేయు పద్ధతులతో కూడినది! వుపయోగకరమైన విషయములందు గలవు. 4 అణాల బిళ్లలు Dept. C7 P. O. Box 353, Bombay కు పంపుడు.

విటమిన్లతోనిండిన

డాల్డా

బలమునకు

అంతయు శాకములతో కూడినదని గ్యారంటీ . . . సీల్లు వేయబడిన టిన్నులలోనే అమ్మబడును 1, 2, 5, 10 పౌన్లు.

THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO., LTD.

వార్సాపై పెద్ద కత్తెర వ్యూహం

మాస్కో, ఆగస్టు 20: రీగా, వార్సాల మధ్యగల 360 మైళ్ల రంగంలో ఉత్తర, దక్షిణ దిశలగా దారుణమైన రెండు యుద్ధాలు జరుగుతున్నవి. జర్మనులు విస్తారంగా టాంకులను ప్రయోగించి విపరీత నష్టాలకు గురిఅవుతున్నారు. రీగాకు నైరుతిదిశగా 75 మైళ్లలో వున్న సియాలియాపై ఘోరమైన ఎదురుదాడులు జరిపిన జర్మనులు ఇప్పుడు మిటావ్ (లాట్వియా పట్టణం) వద్ద తీవ్రమైన ఎదురుదాడులు జరుపుకున్నారు. మిటావ్ వద్ద రవ్వలు కొన్ని స్థానాలను సైతం వదలివేయవలసి వచ్చింది.

వార్సాపైకి మార్గల్లో రోకోసోవిస్కీ, కోనేవ్ సేనలు బ్రహ్మాండమైన ఆడకత్తెర వ్యూహాన్ని పన్నుతున్నది జర్మనులు దాదాపు 20 ఎదురు దాడులు జరిపికూడా రవ్వలను అరికట్టలేక పోతున్నారు.

వార్సా ఉత్తరాన, దక్షిణాన రష్యన్ సేనల పుట్టడి

మాస్కో, ఆగస్టు 20: వార్సా ఉత్తరాన దక్షిణాన రష్యన్ సైన్యాలు చుట్టుముట్టడం ఆరంభించినవి దక్షిణాన మార్షల్ కోనేవ్ దళాలు కొన్ని నగరానికి 50 మైళ్ల దూరంలో వున్నవి. నగరానికి వాయవ్యాన పెద్దమంటలు లేచినవని తెలుస్తున్నది. ఉత్తర లిథువేనియాలో టాంకు యుద్ధాలు ఘోరంగా జరుగుతున్నవి.

వేవెల్ నిరాకరణ

అధికారవర్గాలలో సంతోషమూ, అనధికారవర్గాల్లో నిరుత్సాహమూ

న్యూఢిల్లీ, ఆగస్టు 18: గాంధీ - జైసాయి లేఖల ప్రకటనా, లీగు అధ్యక్షుని అధ్యక్షతల్లో గాంధీజిన్నా సమావేశానికి వాయిదా పడడమూ ఈ రెండూ అనధికారవర్గాలలో ప్రబలియుండిన ఉత్సాహాన్ని రూపుమాపినవి.

లీగువర్గాలు పట్టుకు ఈ సమావేశం జరుపడంగా కొనసాగవలెనని యథావిధిగానే కోరుతున్నారు. ఏదోఒకవిధమైన సాంఘిక పరిష్కారానికివచ్చి ఈ సమయం లో కొన్ని కన్సెషన్లు ఇవ్వడానికికూడా వారు సిద్ధపడియున్నట్లు కన్పిస్తున్నది. కాని ఈ సమావేశం ఈవిధంగా ఏర్పాటు అయినందీ కూడా గాంధీగారు ఈలోపుగానే జైసాయిగారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినందుకు కొంతమందికి విచారం కలిగింది. ఇవన్నీ ఇట్లా ఉన్నాకూడా ఉభయ పక్షాలవారన్ను తెగినంత నిగ్రహాన్నే కనబరిస్తూ, స్నేహపూర్వకమైన రాజీకుదుర్చుటకు కావలసిన వాతావరణాన్ని సృష్టించుటకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు.

అధికారవర్గాలలోపట్టుకు వైస్రాయిగారు గట్టి పట్టుపట్టి హర్షన్నందుకు ఉత్సాహ సంతోషాలు వెల్లివిరిసి పోతున్నవి సాంఘిక పరిష్కారము ఎక్కడికి పోతుందో దాని పర్యవసానమెట్లుండునో అని వారికి లోలోపల పుట్టియుండిన భయాలు కనీసము ఈ యుద్ధము ముగిసే పర్యంతమైనా తొలగిపోయినందుకు వారు చంకలు యెగరవేస్తున్నారు. స్వ. వి.

గాంధి రాయబారం

కృష్ణరాయబారం కారాదు

బెజవాడ గోపాలరెడ్డిగారి సూచన

నెల్లూరు, ఆగస్టు 19: రాజాజీ ప్రతిపాదనలను బలపఱుస్తూ మాజీ మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు 17 వ తేదీన పురమందిరంలో జరిగిన సభలో ప్రసంగించిరి. సభకు శ్రీ తూములూరు శివరామయ్యగారు బి. ఏ బియల్. అధ్యక్షతవహించిరి "బ్రిటిష్ పాలనకు పూర్వం మనదేశం పరిపాలకత్వాన్ని ఏకంగానప్పటికీ, మతమతం, సంస్కృతి ఏర్పాటులో నడవటానికి అటుకం కలగలేదు. దక్షిణాన పుట్టిన శంకరుని మతం ఆసేతుహిమాచలం వ్యాపించింది. అందుచేత దేశంభజన మన సంస్కృతికీ, ఇతరత్ర అఖండత్వానికీ భంగం కల్గిస్తుందని ఎంచరాదు. కాని ఇందు విభజన మనం కోరడం లేదు విధిలేక దానిని మనం అంగీకరించవలసి వస్తున్నది. గాంధిరాయబారం కృష్ణరాయబారం కారాదని ఆశించెదము" అని గోపాల రెడ్డి గారు తెలియజేసిరి.

న్యూఢిల్లీ, ఆగస్టు 19: బొంబాయి ప్రభుత్వ కార్యదర్శి హెచ్. వి. ఆర్. అయ్యంగార్ని భారతప్రభుత్వ ప్లానింగ్ డిపార్టుమెంటులో జాయింటు సెక్రటరీగా వేస్తున్నారు. ఈ శాఖ దలాల్ గారి క్రింద వున్నది. ఇంతవరకు ఇండస్ట్రియల్ ప్లానింగ్, పరిశ్రమల శాఖవారి క్రింద వుండి. ఇదీ, సివిల్ సప్లయిల శాఖకూడ దళాల్ గారికి ఇస్తారు. పరిశ్రమ, సివిల్ సప్లయిల కార్యదర్శి హైదరీగారు ఈ నెలాఖరు నుంచీ ఒకనెల సెలవు తీసుకుంటున్నారు. జాయింటు సెక్రటరీగా వుంటూన్న పటేల్ గారు ఆయన స్థానే కార్యదర్శిగా వ్యవహరిస్తారు. (స్వ. వి.)

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

తెనాలి నేషనల్ క్లబ్

స్థానిక నేషనల్ క్లబ్ సభ్యులు 13 వ తేదీ మధ్యాహ్నం శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను సమావేశమై, సభ్యత్వ నిర్ణయమునకై ఈ క్రిందివారిని ఉపసంఘముగా నియమించిరి.

(1) శ్రీ రామినేని నారాయణ, (2) శ్రీ అనుకు సుబ్బారెడ్డి, (3) శ్రీ అయినంపూడి చక్రధర్, తరువాత ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ బి కనకసుందరరావు బి. ఎ. బి. యల్. ఉపాధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య చౌదరి, సంయుక్త కార్యదర్శులు శ్రీ నన్నపనేని వెంకటరావు శ్రీ ప్రభల చంద్రశేఖరశర్మ, సభ్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళి మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ శ్రీ పిల్లలమర్రి బాలకృష్ణ శాస్త్రిగార్లు. మరి 21 మందినిగూడ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పళాసాలో బర్మా కాందిశీకుల వసతిగృహము

విశాఖపట్నం, ఆగస్టు 10: ఉత్తర విశాఖ జిల్లా తెక్కలి తాలూకా పళాసా గ్రామమున బర్మా కాందిశీకుల వసతిగృహము నొకదానిని యిటీవల యేర్పాటు చేసిరి. దీనికి విశాఖపట్నం ప్రేమసమాజమువారు యాజమాన్యము వహించుచున్నారు. ఇచ్చట ప్రస్తుతం 100 మందికి భోజనం, బట్ట, రోగులకు పథ్యపానములు ప్రభుత్వమువారివలన యేర్పాటు చేయబడినవి.

ఆంధ్ర వైద్యమండలి సభ్యత్వము

తెనాలి, ఆగస్టు 14: ది 25 5-44 తేదీన బెజవాడలో జరిగిన ఆంధ్ర వైద్యమండలి స్థాయిసంఘమువారు గావించిన 5-వ తీర్మానము ననుసరించి ఆంధ్ర వైద్యమండలి యందు ది 20-8-44 తేదీ వరకు సభ్యులుగా చేరినవారికి మాత్రమే ఆంధ్ర వైద్యమండలి యొక్క నూతనాధ్యక్షుని యెన్నికయందు ఓటు చేయుటకు అర్హతగలదు. కనుక ఈ విషయమును అనుబంధ సంఘమువారు, సంఘములు లేనిచోట వ్యక్తులను గమనించి వెంటనే ది 20-8-44 తేదీలోపు సభ్యులను చేర్పించి తెనాలి కార్యస్థానమునకు చేరునట్లు చందా రుసుము రు 1-0-0 పంపవలయును.

వసుపులేటి కృష్ణమూర్తి,
ఆంధ్ర వైద్యమండలిప్రధాన కార్యదర్శి.

సోంపేట పేదరైతులదుస్థితి

రాజాం, ఆగస్టు 14: విశాఖపట్నంజిల్లా సోంపేట తాలూకా గ్రామాలలో చేపక్ పరిగా అందక పేదరైతులు చాల బాధపడుతున్నారనీ, పై అధికారులు, రైతు సంఘ నాయకులు తగు శ్రద్ధవహించి దీని సంగతి చూడవలెననీ బి. రామరాజుగారు వ్రాస్తున్నారు.

తాడేపల్లిగూడెం, ఆగస్టు 9: తాడేపల్లిగూడెం గ్రామంలో కేసిరాజు శ్రీరాములుగారి యింటివద్ద 2-8-44 వ తేదీని భీమోలు కాపరస్తులు ఆదూరి సత్యబ్రహ్మానందరావుగారికి, మీనవల్లూరు కాపురస్తులు పెమ్మరాజు అచ్యుతరామయ్యగారి కుమార్తె చి॥ సౌ॥ సుబ్బలక్ష్మికి వివాహము జరుపబడెను.

నిడదవోలు: స్థానిక యువజన ముస్లిం లీగు జనాబ్ సులాం నిజాం మొహిద్దీనుగారి అధ్యక్షతను సమావేశమై, జిన్నాతో సంప్రదించి ప్రతిష్టంభనా పరిష్కారము చేయవలెనని గాంధీగారికిని, గాంధీగారితో రాజీ చేసుకొని రాజాజీ సూచనలను అంగీకరించవలసినదని జిన్నాసాహెబు గారికినీ, కాంగ్రెసునాయకులను విడుదలచేసి, జాతీయ ప్రభుత్వ మేర్పరచవలసినదని ప్రభుత్వమువారికిని, (తీర్మానించి) టెలిగ్రాములు నిచ్చిరి.

రాజమహేంద్రవరం: పీఠేశలింగం హైస్కూలులో, ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్, రాజమండ్రి బ్రాంచివారి సభలో 15 వ తేదీన ఉపన్యసించుచు డాక్టరు టి. యస్. శంకరశాస్త్రి ఐ. యం యస్. గారు తమ ఈప్పటి దేశపు అనర్థములను గురించి ముచ్చటించిరి. డాక్టరు పాల కోడేటి గురుమూర్తిగారు సభకు అధ్యక్షత వహించిరి.

కర్నూలు: డోన్ తాలూకా కస్తూరి బాస్మారకనిధి డోన్‌లో శనివారం శ్రీ టి. కృష్ణమూర్తిరావు (అడ్వకేట్) గారి అధ్యక్షతను జరిగింది. బసవగిరయ్య, మాదెన్నగారలు నిధికి అధ్యక్ష ఉపాధ్యక్షులుగానూ, కృష్ణమూర్తిరావు, శేషాచార్లు కొండారెడ్డిగారలు కార్యదర్శులుగా యెన్నుకోబడిరి.

జగ్గయ్యపేట: కృష్ణజయంతి, శ్రీ ఆత్తూరి లక్ష్మీనరసింహ సోమయాజులవారికి 9 వ జన్మదినోత్సవం స్థానిక ఆర్యవైశ్య గ్రంథాలయంలో జయప్రదంగా జరిగినవి. సభకు హైకోర్టు వకీల్ ఆదినారాయణ గుప్తగారు అధ్యక్షతవహించిరి. సభలో శ్రీయుతులు మో. బసవరాజు, డా॥ రా మురహరి, పా. వెంకటేశ్వరు, యం. రామకృష్ణయ్యగారలు ఉపన్యసించిరి. మురహరిగారి అభివందనములతో సభముగిసినది.

ఇటలీ కాలనీలు

కౌంటు స్ఫోర్జ ప్రకటన

రోం, ఆగస్టు 20: కార్యనిర్వహణం లేని మంత్రి, ఇటాలియన్ క్యాబినెట్ లో ముఖ్యమైన వ్యక్తియు ఐన కౌంట్ కౌర్లో స్ఫోర్జాగారు ఒక ఉపన్యాసంలో ఇటలీ వలసరాజ్యాలన్నీ కాపాడుకుండంటే కేవలం పశ్చిమరాజ్యాలప్రయోజనం కొరకే పనికి. ఒక అంతర్జాతీయ ధర్మసంస్థకు ఒకేవిధమైన వలస దేశాల నన్నింటిని కలిపివేయడం ఆదర్శప్రాయమైన పరిష్కారం కాగలదనికూడా వారు సూచించిరి.

బెలుఘోర్టునుంచి విక్షీ ప్రభుత్వసభ్యుల ప్రయాణం

జూరిచ్ ఆగస్టు 21: దాదాపు 1000 మంది గల విక్షీపరిపాలనా సర్వీసులు బెల్ ఘోర్టునుంచి స్ట్రాస్‌బర్గుకు దక్షిణంగా 60 మైళ్లదూరానున్న మల్‌హౌసెన్‌కు వెళ్లినట్లు యిక్కడికి వచ్చినవార్తలవల్ల వెల్లడవుతున్నది. అది ఆ బృందం బహుశః జర్మనీకే వెళ్లునని అనుకొనుచున్నారు.

లండన్, ఆగస్టు 20: లారల్, దర్హామ్, డిబిజాక్, విక్షీప్రభుత్వ యితర సభ్యులు పరివారము, జర్మను పైఉద్యోగులు శుక్రవారంరాత్రి రైన్‌లాండ్ సరిహద్దుదగ్గన్న బెల్‌ఘోర్టుకు చేరారని జూరిచ్ వార్త తెల్పుతున్నది. పిక్రైమ్ శనివారంనాటికి అక్కడికి వచ్చునను కొనుచున్నారు. జర్మను దళాలు, ఎస్, ఎస్, డిటాచ్‌మెంట్లు, బెల్‌ఘోర్టు పరగణాలో లెక్కలేకుండా అరెస్టులు చేస్తున్నారు.

సెనెటు ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థులకు

కొండా వెంకటప్పయ్యగారి విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 21: దేశభక్తకొండా వెంకటప్పయ్య పంతులుగారి క్రింది ప్రకటన గావిస్తున్నారు. కాంగ్రెసు శాసన సభ్యులు చాలామంది సెనెటు ఎన్నికలకు అభ్యర్థులుగా నిలవదలిచారు. అభ్యర్థులను ఎన్నటానికి కాంగ్రెసుపార్టీ సమావేశం అవ్యేవెత్తులేదు. అందువల్ల ఎన్నికకు నిలవదలచిన కాంగ్రెసుఅభ్యర్థులు కూడ బలుకొన్నని అందరికీ ఇష్టమయ్యేపద్ధతి నిర్ణయించుకొని కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగరాకుండా చూడాలి.

25 వ తేదీ సమావేశం

ఉభయ శాసనసభల సభ్యులూ గుంటూరులో దేశభక్తుని గృహములో ఈ నెల 25 వ తేదీ సమావేశం కావటానికి నిర్ణయించబడిందని, అప్పుడు కాంగ్రెసుఅభ్యర్థులంతా సంప్రదించుకోవచ్చునని ఉప్పుటూరి పున్నారావు ఎం. ఎల్. సి గారు వ్రాస్తున్నారు.

రాజమహేంద్రవరం: శ్రీ టి. యస్. శంకర శాస్త్రిగారు ఐ. యం. యస్. 14 వ తేదీ సాయంత్రం హిందూ సమాజములో ఆంధ్రదేశములోని సాంఘిక సంస్కరణ ఉద్యమమునుగురించి ఉపన్యసించిరి. డా॥ పాలకోడేటి గురుమూర్తిగారు అధ్యక్షత వహించిరి. రాత్రి, మెట్కాఫ్ హాస్టలులో, శ్రీ మద్దాలి సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతక్రింద జరిగినసభలో శ్రీతల్లావధ్యుల శివశంకరశాస్త్రిగారు అజంతా శిల్పములగురించి ఉపన్యసించిరి.

పెనుమాక: శ్రీ భ్రమరాంబా పుస్తకభాండాగార 17 వ వార్షికోత్సవం 12 వ తేదీన ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘసహాయ కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీ రామమూర్తిగారి అధ్యక్షతను జరిగినది. మొదట బాండు మేళములతో గొప్ప ఊరేగింపు జరిగినది. శ్రీ పి కొండారెడ్డిగారు సభను ప్రారంభిస్తూ గ్రంథాలయమునగూర్చి ఉపన్యసించారు. శ్రీ జి. సుందరరెడ్డిగారు సాహిత్యమును గురించి, వావిలాల గోపాలకృష్ణయ్యగారు గ్రంథాలయముల ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు. అధ్యక్షులు శ్రీ రామమూర్తిగారు గ్రంథాలయోద్యమముపై ప్రసంగించిరి. రాత్రి 'కవికోకిల' రుప్పూరు రామిరెడ్డిగారికి సన్మానం జరిగింది.

వైయాకరణ సార్వభౌమ స్మృతి

నరసన్నపేట, ఆగస్టు 18: శ్రీ॥ శ్రీ॥ తాతా సుబ్బరాయశాస్త్రుల (మహామహోపాధ్యాయ, కలాప్రపూర్ణ, వైయాకరణ సార్వభౌమ)వారి స్మృత్యర్థం 11 వ తేదీన శ్రీ బుర్రకు రామగోపాలంగారి అధ్యక్షతను సభ జరిగింది. శాస్త్రులవారి అనన్యసామాన్య పాండితీ ప్రశంసింపబడి వారి కుటుంబమునకు సానుభూతి వెల్లడించబడినది.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

"లివరైన్"

పిల్లల కడుపులో బల్లచ్చాదికి

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G.T, Madras.

కడుపు నొప్పికి గురిగాకుము

కడుపునొప్పిచే బాధపడుచున్న యెడల, అధిక పులుపుచే ఆ బాధ మిక్కుటమగు కరకు ఆలసింపక తక్షణమే నివారించుము. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును సేవించుడు

ఈ పౌడరు కడుపునొప్పిని పోగొట్టి, అన్నాశయమందలి పులుపును, పుండును రూపుమాపును. ఇది నాలుగు విధములుగా పని చేయును. (1) ఎక్కువగా నున్న పులుపును హరించును (2) గాలిని, పిత్తమును పోగొట్టును. (3) మంటబెట్టెడి కడుపులో పలిభాగమును ఉపశమింపచేసి, పూర్తిగా నయముచేయును. (4) జీర్ణశక్తిని తగ్గించు విష బీజములను నిర్మూలించును. ఈ మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ వైద్యశాస్త్ర నిపుణులచే ఆమోదించబడి పేరొందినది.

సీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన మోతాదు పొట్లములు గల అట్టపెట్టెలలోను దొరకును.

హెచ్చరిక!

చౌకరకపు మందులు కొనకుము. ప్రతి ప్యాకెట్ మీద నుండు బ్రేడ్ మార్కు యున్నూ, ఆలెక్సు సి మెక్లీన్ సంతకమును గమనించుము.

PREPARED ACCORDING TO A SPECIALLY SELECTED FORMULA
MACLEAN Brand Stomach Powder
Alex. C. Maclean



రకమైన లోహములు

ప్రత్యేకముగా కోరినటువంటి లోహములతో మామూలుపనులకు పనికివచ్చే పైపు లోహములు అన్నిరకములు చేయుదుము మా గ్యారంటీతో అన్నిరకములు సప్లయి చేయబడును. మీ పనికి కావలసిన విధంగా సరిపోవునట్లు పైపు లోహములు మీరు కోరినవిధంగా చేయగలం. ఇన్ గాట్సుతో సప్లయిచేయబడును.

K బ్రాండ్

వంగనటువంటి ఇనుప లోహములు మిశ్రమములు

'కె' బ్రాండ్ ఇతర మిశ్రమములు

మిగతా 'కె' బ్రాండ్ మిశ్రమములు ఇత్తడి, రాగి, తక్తునాగం, పైపులోహము, బరుసుకు పోనటువంటి లోహము దీని క్రిందకే వచ్చును.

పై ప్రచురింపబడిన లోహ మిశ్రములు కోరిన పంపబడును.

కమని మెటల్ రిఫైనరీ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
జయపూర్.
(జయపూరు స్టేటులో స్థాపింపబడినది)
బి. బి. సి. ఐ. రైల్వే. నం. 6

Descriptive folders on any of the above alloys will be supplied on request, to Bombay Office, Devkaran Nanjee Building, Elphinstone Circle, Fort, Bombay Tel. No. 30586